# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,144 | పేజీలు -12 | సోమవారం - 23 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన




ఢిల్లీ: పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నౌకాయాన మార్గాలను సురక్షితంగా, తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. శనివారం ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ హైలెవెల్ మీటింగ్




ఢిల్లీ: ప్రధాని మోదీ అధ్యక్షతన అత్యున్నతస్థాయి సమావేశం జరిగింది. కేంద్ర మంత్రులతో ప్రధాని భేటీ అయ్యారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువుల లభ్యతపై చర్చ జరిపారు. ఇంధన భద్రతకు ప్రత్యామ్నాయాలపై కేంద్రం దృష్టి సారించింది. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో మధ్య పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాలకు సంబంధించిన పరిస్థితులను సమీక్షించారు.

## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి




ఢిల్లీ: ఖతార్‌లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆ దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. "ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

- తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు

హైదరాబాద్: తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన




# రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

- తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్
- రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు
- ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల
- ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు
- ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు
- మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి




సిద్దిపేట,: రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు. ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి సోమవారం నిధులు జమకానున్నాయి. మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి. మరో 2 విడతల్లో రూ.2,700 కోట్లు చొప్పున రైతు భరోసా నిధులు జమకానున్నాయి. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని స్పష్టం చేశారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని తెలిపారు. పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు.

## మరో చరిత్ర లిఖించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు.




## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది

సిద్ధిపేట జిల్లా, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట జిల్లాలో పర్యటించారు. నంగునూరు మండలం నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు. అలానే అక్కడే 40 కోట్లతో చేపట్టనున్న ఆయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు.




## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన




జగిత్యాల, , : తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అత్యంత సీనియర్, గౌరవప్రదమైన నాయకుడు. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కి వెన్నుముకగా ఉన్న ఆయన, ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారనే వార్త రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతో జీవన్ రెడ్డి పార్టీ హైకమాండ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'కాంగ్రెస్‌లో నాకు గౌరవం లేదు.. ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

## అక్రమ ఫిషింగ్ బోట్లతో వేటను ఆపేయండి.. తమిళనాడు ప్రభుత్వానికి ఏపీ సర్కారు విజ్ఞప్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాల్లోకి తమిళనాడుకు చెందిన మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లు అక్రమంగా ప్రవేశించి వేట సాగించడంపై ఏపీ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై తమిళనాడు ప్రభుత్వ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపింది. తమిళనాడు బోట్ల చొరబాట్లను నివారించేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఏపీ ఫిషరీస్ కమిషనర్ రామ శంకర్ నాయక్, తమిళనాడు ఫిషరీస్ అండ్ ఫిషర్‌మెన్ వెల్ఫేర్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. తమిళనాడు బోట్ల అక్రమ ప్రవేశం యథేచ్ఛగా కొనసాగుతోందని, దీనివల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ చొరబాట్లు శాంతిభద్రతల సమస్యలకు కూడా దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 18న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ఓ సంఘటనను



# అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను: సీఎం చంద్రబాబు

- ఏకైక లక్ష్యం "స్వర్ణాంధ్ర ప్రదేశ్" నిర్మాణమే
- 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్' అనే అంశంపై ప్రసంగం
- ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోంది
- కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది"




హైదరాబాద్: హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్' అనే అంశంపై ప్రసంగించారు. ఒకప్పుడు బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన తన ప్రస్థానాన్ని, రాజకీయంగా ఎదురైన సవాళ్లను, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ కోసం తనకున్న దార్శనికతను ఆయన పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనేవి మూడు కీలక స్తంభాలని, వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

బంజరు భూమి నుంచి భాగ్యనగరంగా...

1995లో తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేనాటికి హైదరాబాద్, సికింద్రాబాద్ అనే జంట నగరాలు మాత్రమే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, బిల్ గేట్స్ తీసుకొచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని గమనించి, భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించానని తెలిపారు. అప్పట్లో సైబరాబాద్ ప్రాంతం మొత్తం పాములు, ముళ్లపొదలతో నిండిన బంజరు భూమి అని, అక్కడ హైటెక్ సిటీ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ మొదట వెనుకాడిందని చెప్పారు. అయితే, వారిని ఒప్పించి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో కేవలం 15 నెలల్లోనే ఆ అద్భుత కట్టడాన్ని పూర్తి చేశామని వివరించారు. ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి,

## మరొక యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్... దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్ర పండుగ



- దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ
- ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు

అమరావతి: యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి -: జగన్ పై ఎంపీ కలిశెట్టి ఫైర్



అమరావతి: సమాజం పట్ల, కన్నతల్లి, తోబుట్టువు పట్ల కనీస కనికరం, గౌరవం లేని వ్యక్తి నాయకుడిగా ఎలా రాణిస్తారని వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటమి తర్వాత కూడా జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను మానుకోలేదని, సొంత కుటుంబ సభ్యులపైనే విషప్రచారం చేయిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని ఇలాంటి వ్యక్తిని రాజకీయంగా ఓడించడం అనేది చిన్న మాట.. ఆయన్ను సమాజం నుంచే బహిష్కరించాలి" అని కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరు రాష్ట్ర పరువును జాతీయ స్థాయిలో మంటగలుపుతోందన్నారు. కన్నతల్లి విజయమ్మను కోర్టుల పాలు చేస్తూ, తన పేటీఎం బ్యాచ్‌తో ఆమెపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం భరోసా

# విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ ఇంధన సరఫరా గొలుసుకు తీవ్ర అంతరాయం కలుగుతున్న తరుణంలో ఈ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది. పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత, శ్రేయస్సును తీసుకురావాలని ఆశిస్తున్నట్లు ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ అన్నారు. "ఈ ప్రాంతంలో కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ఖండిస్తున్నాను. ఇవి ప్రాంతీయ సుస్థిరతకు ముప్పు కలిగించడమే కాకుండా ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయి. నౌకాయాన స్వేచ్ఛను కాపాడటం, షిప్పింగ్ మార్గాలను సురక్షితంగా ఉంచడం చాలా ముఖ్యం" అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఇరాన్‌లోని భారత పౌరుల భద్రతకు ఆ దేశం అందిస్తున్న మద్దతును ప్రశంసించారు. గత పది రోజుల్లో మోదీ, పెజెష్కియాన్ మధ్య ఇది రెండో ఫోన్ సంభాషణ కావడం గమనార్హం. ఈ చర్చల సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. విదేశీ జోక్యం లేకుండా పశ్చిమాసియా దేశాలతో కూడిన ఒక ప్రాంతీయ భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా శాంతి, సుస్థిరతలను సాధించవచ్చని ఆయన సూచించారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న భారత్, తన "స్వతంత్ర హోదా"ను ఉపయోగించి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులను ఆపాలని కోరారు. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకే సైనిక చర్యలు తీసుకుంటున్నామన్న అమెరికా వాదనలను ఆయన తోసిపుచ్చారు. దివంగత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అణ్వాయుధాలను తీవ్రంగా వ్యతిరేకించారని, వాటి తయారీకి వ్యతిరేకంగా మతపరమైన, పరిపాలనాపరమైన ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. మరోవైపు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో మాట్లాడి పశ్చిమాసియా పరిణామాలపై చర్చించారు. హర్మూజ్ జలసంధి దిగ్బంధనంతో ప్రపంచ చమురు, ఎల్ఎన్‌జీలో దాదాపు 20 శాతం రవాణా నిలిచిపోవడంతో అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగాయి. ఈ సంక్షోభాన్ని చల్లార్చేందుకు ప్రధాని మోదీ ఒమన్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా అధినేతలతోనూ చర్చలు జరుపుతున్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ హైలెవెల్ మీటింగ్

మొదటి పేజి తరువాయి

పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాలకు సంబంధించిన పరిస్థితులను సమీక్షించారు. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నారు. విద్యా సంస్థలు, ఆసుపత్రులు వంటి కీలక రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పీజీ కేటాయింపులను కేంద్రం పెంచింది. గృహ, వాణిజ్య వినియోగదారులకు కొత్త పీఎన్‌జీ (గ్రాచీ+) కనెక్షన్ల మంజూరును వేగవంతం చేయాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే. ఎల్‌పీజీ అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ముమ్మరంగా దాడులు కొనసాగుతున్నాయి. దేశవ్యాప్తంగా పోర్టు కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని.. ఎలాంటి రద్దీ లేదని అధికారులు తెలిపారు. సరఫరాలను మెరుగుపరిచే క్రమంలో, అమెరికాలోని టెక్సాస్ నుంచి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (గ్రా+)తో వస్తున్న ఒక కార్గో నౌక మంగళూరులోని 'న్యూ మంగళూరు పోర్టు'కు చేరుకుంది. మార్చి 14 నుంచి మార్చి 31 వరకు ముడి చమురు, ఎల్‌పీజీపై కార్గో సంబంధిత ఛార్జీలను మాఫీ చేసినట్లు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రకటించింది. కాగా, భారత జెండాతో మరో రెండు ఎల్పీజీ ట్యాంకర్ నౌకలు 'పైన్ గ్యాస్', 'జగ్ వసంత్' త్వరలో ఉద్రిక్తమయ హార్మూజ్ గుండా పయనించి స్వదేశానికి చేరుకోనున్నాయి. గత 24 గంటలుగా హార్మూజ్ గుండా ఎలాంటి నౌకల సంచారం లేకపోయినా అదే జలసంధి గుండా ఈ రెండు ఎల్పీజీ నౌకలు సాహసోపేత ప్రయాణం సాగించనున్నాయని రాయిటర్స్ వార్తాసంస్థ తన కథనంలో పేర్కొంది. ప్రస్తుతం ప్రయాణాన్ని నిలిపేసి హార్మూజ్‌కు దూరంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జా సమీప నౌకాశ్రయంలో ఈ రెండు నౌకలు లంగరువేశాయని, త్వరలోనే ప్రయాణం ఆరంభిస్తాయని నౌకలను ట్రాక్ చేసే సంస్థ 'మెరైన్‌ట్రాఫిక్' వెల్లడించింది

## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి

మొదటి పేజి తరువాయి

"ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీరిలో ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ, అంతర్గత భద్రతా దళాలకు (లెఖ్వియా) చెందిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఇది కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగిన ప్రమాదమేనని, దీని వెనుక ఎలాంటి శత్రుచర్య లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ రకం, అది కూలిపోయిన కచ్చితమైన ప్రదేశం వంటి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

మొదటి పేజి తరువాయి




నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం-2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్స్‌లర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

## మరో చరిత్ర లిఖించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి



గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

సీఎంగా, పీఎంగా అత్యధిక కాలం

నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.

సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లు

రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి, కేవలం 10 నిమిషాల అపాయింట్‌మెంట్‌లో 45 నిమిషాల పాటు చర్చించి, భారతీయుల ప్రతిభను వివరించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పించానని, ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోందని అన్నారు.

ఐఎస్బీ, విమానాశ్రయం.. హైదరాబాద్‌కు కొత్త రూపు

హైదరాబాద్‌కు ఐఎస్బీని తీసుకురావడానికి తాను పడిన శ్రమను చంద్రబాబు వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు కలిసి ముంబై, బెంగళూరు, చెన్నైలలో ఐఎస్బీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలియగానే, తాను వెంటనే వారిని సంప్రదించి హైదరాబాద్‌కు ఆహ్వానించానని తెలిపారు. వారిని ఒప్పించడానికి తన మంత్రివర్గ సహచరులను విమానాశ్రయానికి పంపి, తానే స్వయంగా వారికి అల్పాహారం వడ్డించానని గుర్తు చేసుకున్నారు. మిగతా నగరాలు ఇచ్చే ఆఫర్ల కన్నా "బెస్ట్ ప్లస్ వన్" ఇస్తానని ఒక్క మాటతో హామీ ఇచ్చానని, తన చిత్తశుద్ధిని నమ్మి వారే హైదరాబాద్‌లో ఐఎస్బీ ఏర్పాటుకు ముందుకొచ్చారని చెప్పారు. అలాగే, చిన్నగా ఉన్న బేగంపేట విమానాశ్రయానికి ముందుగా ట్రాఫిక్ పెంచి, ఆ తర్వాత 5,000 ఎకరాల్లో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా నిర్మించామని తెలిపారు.

అభివృద్ధి చేసినా.. రాజకీయంగా ఎదురుదెబ్బలు

ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజమని చంద్రబాబు అన్నారు. 1999 నుంచి 2004 వరకు హైదరాబాద్ అభివృద్ధికి ఎన్నో పనులు చేసినా, 2004 ఎన్నికల్లో ఓటమి పాలయ్యానని అంగీకరించారు. "అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను. కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది" అని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల తర్వాత 2014లో అధికారంలోకి వచ్చినా, రాష్ట్ర విభజన తర్వాత మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వచ్చిందని అన్నారు. 2019లో మరోసారి ఓటమి ఎదురైందని, ఈ అనుభవాలు తనను మరింత రాటుదేల్చాయని తెలిపారు.

విభజన తర్వాత.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా

2024లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇప్పుడు తన ముందున్న ఏకైక లక్ష్యం "స్వర్ణాంధ్ర ప్రదేశ్" నిర్మాణమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని, దానిని తిరిగి పునర్నిర్మించే పనిలో ఉన్నానని చెప్పారు. గత 21 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని వివరించారు. గూగుల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో భారీ డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయని, కడపలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. విజన్ 2047 డ?క్యుమెంట్ సిద్ధం చేశామని, వచ్చే 15 ఏళ్ల పాటు ఏటా 15% వృద్ధి రేటు సాధించి, 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని అన్నారు.

అమరావతి, పోలవరం.. ఏపీకి జీవనాధారాలు

అమరావతి కేవలం రాజధాని కాదని, అది ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 33,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని, ఇప్పుడు మళ్లీ పనులు వేగవంతం చేశామని తెలిపారు. "అమరావతిని హైదరాబాద్ ప్లస్ సిటీగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నివాసయోగ్య నగరాల్లో ఒకటిగా నిర్మించి తీరుతా" అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ మరమ్మతులు పూర్తిచేసి, వచ్చే ఏడాదికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు.

సంపద సృష్టితో పాటు.. సమాజ సేవ ముఖ్యం

పారిశ్రామికవేత్తలు సంపద సృష్టితో పాటు సామాజిక బాధ్యతను కూడా విస్మరించవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాను గతంలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌ను ప్రోత్సహించానని, ఇప్పుడు సమాజంలోని అసమానతలను తగ్గించడానికి పి4 మోడల్‌ను ముందుకు తెస్తున్నానని చెప్పారు. "ఎంబికె 10-20" అనే కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నానని, అంటే "మార్గదర్శి-బంగారం" అని అర్థమని వివరించారు. సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10% మంది, అట్టడుగున ఉన్న 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. డబ్బు ఇవ్వడమే కాకుండా, వారికి మార్గనిర్దేశం చేసి చేయూతనివ్వడం ద్వారానే నిజమైన సంతృప్తి లభిస్తుందని హితవు పలికారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి



ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు. 20 నెలల్లో రైతుల కోసమే రూ.లక్షా 40 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో..

ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.750 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని ప్రస్తావించారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొంటామని తెలిపారు. కొడంగల్‌లోనూ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయం పెరగాలంటే వరి ఒక్కటే మార్గం కాదన్నారు. రైతులు పంటల మార్పిడికి కృషి చేయాలని సూచించారు. పంటల మార్పిడికి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. పంటల మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా చూస్తామని భరోసా కల్పించారు. మిల్లెట్స్, ఆకు కూరలు, పామాయిల్ సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీ అంకాపూర్‌లా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు..

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు అదానీ, అంబానీ వంటివారు మాత్రమే సౌర విద్యుత్ వ్యాపారం చేసేవారని అన్నారు. తమ ప్రభుత్వం మహిళలతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించిందని ప్రస్తావించారు. మహిళల పేరుతోనే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. పిల్లలను ప్రైవేట్ బడుల్లో చదివించాలనే ఆలోచన చేయొద్దని అన్నారు. ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు. విద్యార్థులకు పాలు, రాగి, జావ, పౌష్టికాహారం అందిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది

మొదటి పేజి తరువాయి

జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..' గత ప్రభుత్వ నిర్వాకల వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా రైతులకు భరోసా ఇస్తూ రూ. 2 లక్షల ఏకబిగిన రుణమాఫీ చేశాం. రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది. మొదటి రెండేళ్లలో లక్షా 4 వేల కోట్లు రైతులకు ఇచ్చాం. రైతు కళ్లలో ఆనందం చూసే దాకా ఎవరేమన్నా వెనకడుగు వేయం. రాబోయే రోజుల్లో దిగుమతి చేసుకుంటున్న పంటలకు కూడా బోనస్ ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఈ రోజు ఆయిల్ పామ్ పంట 30 జిల్లాల్లో వస్తున్నది. అందుకే ఆగమేఘాల మీద ఇక్కడ ఆయిల్ ఫ్యాక్టరీ పూర్తి చేసి ప్రారంభించుకుంటున్నాం' అని తెలిపారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ..'కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఈ రెండేళ్లలో అమలు చేస్తూ వస్తున్నాం. ఎవరెన్ని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డికి ఒక విజన్, దూరదృష్టి ఉంది. కాంగ్రెస్, సోనియా ఒక మాట ఇస్తే అది నెరవేరుతుంది. కాంగ్రెస్ మైనార్టీల, పేదల, బీసీ, ఎస్సీల పక్షపాత ప్రభుత్వం' అని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..' తెలంగాణ వస్తే ప్రజల ఆశలు నెరవేరుతాయన్న ఆశలు ప్రజల్లో ఉన్నట్టుగానే పక్కనే ఉన్న తపసుపల్లి రిజర్వాయర్ నుంచి నీళు అందేలా చూడాలని సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నాను. మల్లన్నసాగర్ కు భూములిచ్చిన రైతులకు ఇంకా చాలా మందికి పరిహారం అందలేదు. ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన దుబ్బాక కు సాగు నీరు అందించాలని సీఎం కు విజ్ఞప్తి. గతంలో నేను ఎమ్మెల్యేగా పని చేసిన దుబ్బాక అభివృద్ధికి కృషి చేయాలి' అని ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. ' రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర. వ్యవసాయానికి వాతావరణం అనుకూలంగా ఉండాలి. ఎలాంటి వాతావరణం లో అయినా సాగు చేసే పంట ఆయిల్ పామ్. ఈ చుట్టుపక్కల రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలి. ఈ ఫ్యాక్టరీ నీ ఉపయోగించుకోవాలి. మాది రైతు రాజ్యం' అని ఆయన అన్నారు. 'ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. రైతును రాజు చేయడంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నది. కొంతమంది గుంటనక్కలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజల పక్షాన పనిచేస్తాం. సాధబైనామ సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.సిద్దిపేటలో పింక్ కలర్ చొక్కాలు వేసుకున్న పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. మా టైం లో కట్టిణం అంటున్నారు.. మీరు తెల్ల కాగితాన్ని నల్లకాగితంగా చేస్తే, మా ప్రభుత్వం వచ్చాక నిర్మించాం. ఒంటి నిండా విషం నింపుకున్న వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## అక్రమ ఫిషింగ్ బోట్లతో వేటను ఆపేయండి.. తమిళనాడు ప్రభుత్వానికి ఏపీ సర్కారు విజ్ఞప్తి

మార్చి 18న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ఓ సంఘటనను ఆయన తమిళనాడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల అదుపులో ఉన్న నాలుగు ఫిషింగ్ బోట్లను పుదుచ్చేరికి చెందిన మత్స్యకారులు బలవంతంగా తీసుకెళ్లారని తెలిపారు. ఈ ఘటన కారణంగా తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని 162 మత్స్యకార గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొందని వివరించారు. ఇదే సమస్యపై 2022, 2023, 2025 సంవత్సరాల్లో కూడా లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తమిళనాడు బోట్లు ఏపీ జలాల్లో ట్రాలింగ్ వంటి విధ్వంసకర పద్ధతుల్లో వేట సాగించడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని రామ శంకర్ నాయక్ తెలిపారు. దీనివల్ల తాబేళ్లు, ఇతర అంతరించిపోతున్న సముద్ర జీవుల మరణాలు పెరిగి, వాటి కళేబరాలు ఏపీ తీరానికి కొట్టుకొస్తున్నాయని లేఖలో వివరించారు.

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి
# జగన్ పై ఎంపీ కలిశెట్టి ఫైర్

మొదటి పేజి తరువాయి

సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం భరోసా ఇస్తారని ప్రశ్నించారు. ఇది వారి ఇంటి వ్యవహారం కాదని, రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ మనోభావాలకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర ఆడబిడ్డగా ఎవరికి అన్యాయం జరిగినా అండగా నిలవాల్సిన బాధ్యత టీడీపీపై ఉందని, జగన్ కుటుంబ సభ్యులకు కూడా తమ నైతిక మద్దతు ఉంటుందని తెలిపారు.

ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చారు

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మార్చేశారని అప్పలనాయుడు ఆరోపించారు. అక్కడి వనరులను దోచుకున్నారు తప్ప, యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. కానీ, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత లోకేశ్, బీజేపీ నాయకత్వం రాష్ట్రానికి నాలుగు స్తంభాలుగా నిలబడి ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే ఉత్తరాంధ్ర అభివృద్ధిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి అంటే మాటలు కాదని, చేతల్లో చూపిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తుంటే.. జగన్ ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్లు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఉత్తరాంధ్ర దశ మారుతోందని కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేలా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి సోమవారం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. సుమారు రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించనున్న ఈ ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును 2029 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ ఒక్క పరిశ్రమతోనే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. అలాగే, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ఏడాది జూన్ నాటికి ప్రారంభం కానుందని వెల్లడించారు. ఈ స్టీల్ ప్లాంట్, విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్ల వంటివని, భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వ్యవస్థలను భ్రష్టుపట్టించే సైకో మనస్తత్వం

కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని జగన్ లాంటి సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తులను రాబోయే ఎన్నికల్లో ఓడించడం చిన్న మాటేనని, వారిని సమాజం నుంచి బహిష్కరించాలని అప్పలనాయుడు పిలుపునిచ్చారు. సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్యకు గురైతే, మొదట గుండెపోటని నాటకమాడి, ఆ తర్వాత 'నారాసుర రక్త చరిత్ర' అంటూ తప్పుడు రాతలు రాయించారని గుర్తుచేశారు. నిందితులను కాపాడటానికి జగన్ ఎందుకు తాపత్రయ పడుతున్నారని నిలదీశారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై కూడా తన పేటీఎం బ్యాచ్‌తో అబద్ధపు ప్రచారాలు చేయిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడటానికి అసెంబ్లీకి రాకుండా, నాలుగు గోడల మధ్య కూర్చుని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దశాబ్దాల అనుభవం ఉన్న చంద్రబాబును నోటికొచ్చినట్లు దూషించడం, గతంలో 'నడిరోడ్డుపై కాల్చి చంపండి' అని రెచ్చగొట్టడం జగన్ నైజానికి నిదర్శనమన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఆయనలో మార్పు రాలేదని, ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు.

## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన

మొదటి పేజి తరువాయి



ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

జీవన్‌రెడ్డి ఏమన్నారంటే..

ఈ నెల 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయం ఉంటుందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాలుగా తనతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వాలని అన్నారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో 25న తన ముఖ్య నేతలతో సమావేశమై ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు. పార్టీలో కొనసాగలేనని.. ఈ క్షోభ భరించలేనని అన్నారు. పార్టీలో తనకు గౌరవం లేదని తెలిపారు. తనకు అన్యాయం చేసిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఒకరని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి వల్ల తన గౌరవానికి భంగం కలిగిందన్నారు. తనకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా.. తన సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదని తెలిపారు. పదిమంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా..? అని ప్రశ్నించారు. మేడిగడ్డను రిపేర్ చేసే బాధ్యత లేదా..? అని నిలదీశారు. రైతాంగం సాగునీటికి ఇబ్బంది పడుతోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

జీవన్ రెడ్డి అసంతృప్తికి కారణాలివే..

నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడినా, ప్రస్తుతం పార్టీలో తనకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి (ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి) ఎమ్మెల్యే సంజయ్, ఇతర నేతల చేరికలు, వారికి పార్టీలో ప్రాధాన్యం పెరగడం జీవన్ రెడ్డి అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

ముఖ్య నేతల సమావేశం..

తన రాజకీయ భవిష్యత్తును తేల్చుకోవడానికి ఈ నెల 25వ తేదీన జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో తన అనుచరులు, ముఖ్య నేతలతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ రోజు కార్యకర్తల సూచనల మేరకు తన తదుపరి కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు.'నాలుగు దశాబ్దాలుగా నాతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వండి. మీ అభిప్రాయం మేరకే నా భవిష్యత్ నిర్ణయం ఉంటుంది' అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌పై ప్రభావం..?

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డి వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత పార్టీని వీడితే, అది కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బనేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సీనియర్లను కాపాడుకోలేకపోతున్నారనే విమర్శలు కాంగ్రెస్ హైకమాండ్‌పై వచ్చే అవకాశం ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

ప్రత్యామ్నాయ దారి..

ఆయన స్వతంత్రంగా ఉంటారా లేక మరేదైనా పార్టీలో చేరుతారా అన్నది ఉత్కంఠగా మారింది. ఒకవేళ ఆయన పార్టీ మారితే జగిత్యాల సమీకరణలు పూర్తిగా మారిపోనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అలిగితే పార్టీ అధిష్ఠానం (ముఖ్యమంత్రి లేదా టీపీసీసీ అధ్యక్షుడు) వెంటనే రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. 25వ తేదీ లోపు ఆయనను శాంతింపజేస్తారా లేక ఆయన తన దారి తాను చూసుకుంటారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# విద్యుత్ బస్ లను ఆర్టీసిలకే ఇచ్చి ఆర్టీసిని బలోపేతం చేయాలి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి .

24న అన్ని డిపోల ముందు ధర్నాలు జరపండి.

ఆర్టీసీ డిపో లో కరపత్రాల పంపిణీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 22. (లోకల్ గైడ్) విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసీ కే ఇచ్చి ఆర్టీసీని బలోపేతం చేయాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల లో ధర్నా లు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి సలీం పిలుపునిచ్చారు.ఆదివారం నల్లగొండ ఆర్టిసి డిపోలో స్టేషన్ మేనేజర్ బోనగిరి నరేందర్ కు , ఆర్టీసీ ఉద్యోగ, కార్మికులకు, ప్రయాణికులకు 24న జరుగు ధర్నా కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ హైదరాబాద్ లో వున్న డీజిల్ బస్ ల అన్నింటిని 2026 డిశంబర్ నాటికి జిల్లాలకు పంపిస్తామని, కార్మికులను కూడా జిల్లాల్లో



సర్దుబాటు చేస్తామని, హైదరాబాద్లో మొత్తం విద్యుత్ బస్సు నడపనున్నామని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా దినోత్సవం వేడుకలలో ప్రకటన చేశారు. ఈ ప్రకటనను గమనిస్తే ఆర్టీసి సంస్థ, కార్మికులు ఎటువంటి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారో అర్థం అవుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసి బస్లలో మహిళల ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చింది. కాబట్టి పెరిగిన ప్రజల అవసరాల మేరకు ఆర్టీసి బస్ లు పెరుగుతాయని, దానికనుగుణంగా కార్మికుల సంఖ్య పెరుగుతుందని, కొత్త ఉద్యోగాలు వస్తాయని ఆశించాము. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎం.వి.యాక్ట్-2019 మరియు విద్యుత్ బస్ల విధానం వల్ల ఆర్టీసిలు తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ బస్ల వల్ల ఆర్టీసిలు కనుమరుగై, ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలు మాత్రమే ఆర్టీసిలో మిగిలే పరిస్థితి వుంటుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ బస్ ల విధానంలో మార్పులు చేసి, విద్యుత్ బస్ ల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్స్ అన్ని ఆర్టీసినే చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసిల ఆదాయానికి ఖర్చుకు మధ్య వున్న వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు రీ-ఎంబర్స్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. డిమాండ్స్ పరిష్కరించాలని విద్యుత్ బస్లు - ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారంపై అన్ని కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ల విధానంలో మార్పుచేయాలి. జిసిసి పద్ధతినిరద్దు చేయాలి. ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసిలకు ఇవ్వాలి. ఆర్టీసి లే నేరుగా విద్యుత్ బస్లు సమకూర్చుకొనేందుకు అవకాశం ఇవ్వాలి. బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఆర్టీసి బస్ల ఆపరేషన్ ఖర్చుకు, ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్)ను ఆర్టీసికి ఇవ్వాలి. విద్యుత్ బస్ల బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసి వర్క్షాప్లలో చేయించాలి. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి.,ప్రజల అవసరాల మేరకు బస్ల సంఖ్యను పెంచాలి. పిఎమ్ ఈ డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసి చేసే 'రెట్రో ఫిట్మెంటు' బస్ లకు కూడా వర్తింప చేయాలి. ఆర్టీసి కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్స్ పరిష్కరించాలని 2026 మార్చి 24న ఆర్టీసిలోని అన్ని డిపోల వద్ద ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు బాణాల పరిపూర్ణాచారి, భీమగాని గణేష్, జింజరాల శ్రీనివాస్, బి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 22. (లోకల్ గైడ్). టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతున్న పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ప్రగతి విద్యా నికేతన్, హైదరాబాద్ లో 6,7 తరగతులకు ఉచిత ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో పరీక్షా పత్రాలను విడుదల చేసిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ 1995 లో హైదరాబాద్ శివారులో గల ప్రగతి నగర్ లో ఏర్పాటుచేసిన పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించు ప్రగతి విద్యా నికేతన్ వారు ప్రతి గ్రామం నుండి నిరుపేదలైనటు వంటి తెలివైన విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు, ఇప్పటికే ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల, మరియు హాస్పిటల్ విశిష్టమైన సేవలు అందిస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా బడుగు బలహీన విద్యార్థుల కోసం ఉచితంగా విద్యను అందిస్తుంది.అంతేకాకుండా వారు స్థిరపడే వరకు వారికి కావలసినటువంటి విద్యను అందుకు కావలసిన ఆర్థిక వనరులను కూడా ఏర్పాటు చేస్తున్నందున పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. ఇప్పటికే కొన్ని వందల మందికి డిగ్రీ వరకు విద్యను అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదులు, సి హెచ్. రవీందర్, ఎగ్జామినర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం - రాజేంద్ర నగర్ జోనల్ కమీషనర్ మందు మకరందద్.

99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా పీరంచెరువు వద్ద స్వచ్ఛా సండే కార్యక్రమం.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): పర్యావరణ పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని రాజేంద్ర నగర్ జోనల్ కమీషనర్మందు మకరంద్ అన్నారు. రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగిర్లోని పీరంచెరువు వద్ద కమ్యూనిటీ భాగస్వామ్యంతో



చెరువు పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా జోనల్ కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -ప్రభుత్వ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇందులో అన్ని కాలనీ, బస్తీల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో అధికారులు ఓ ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలని డిప్యూటీ కమిషనర్ సురేంద్ర రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో స్వాతి, ట్రైనీ గ్రూప్-1 ఆఫీసర్లు, యూసీడీ టీమ్, ఎంటమాలజీ డిపార్ట్మెంట్, శానిటేషన్ డిపార్ట్మెంట్ ఈఎంఒహెచ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని లేక్ డెవలప్మెంట్పై తమ సూచనలు తెలియజేశారు. త్వరలోనే కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించారు. అదేవిధంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డ్రోన్ సాయంతో స్ప్రేయింగ్ నిర్వహించి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకున్నారు.

## ప్రభుత్వ విప్ గా నియమితులైన ఎమ్మెల్యే వేముల వీరేశం కి అరుంధతి మేధావుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 22. (లోకల్ గైడ్).తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్ గా నియమితులైన శుభసందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి "అరుంధతీయ మేధావుల సంఘం" ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి బాషాపక చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏం ఎల్ ఏ వేముల వీరేశం ని ప్రభుత్వ విఫ్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.మునుముందు ఇంకా గొప్ప పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వొకేట్ నాగరం అంజయ్య,రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ బర్రె సుదర్శన్, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల సైదులు మాదిగ, సభ్యులు శ్రీ ఉట్కూరు సైదులు,గద్దపాటి వెంకన్న,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరములాంటిది.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 22 (లోకల్ గైడ్)ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వెల్లడించారు .ఆదివారం నల్గొండ క్యాంపు కార్యాలయంలో 48 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన 19,00,000 రూపాయల చెక్ లను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ " పేద ప్రజల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో అమలు అవుతున్నాయని ఆయన చెప్పారు. సీఎం ఆర్ ఎఫ్ పథకం చాలా ఉపయోగకరమైన పథకమని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా పెదప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు.అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టు కున్న కౌన్సిలర్ కాకర్ల

సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

వార్డు అభివృద్దే నా లక్ష్యం



నారాయణపేట మార్చి 22: (లోకల్ గైడ్)మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ గెలిచిన కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ప్రజలకు మాట ఇచ్చి నిలబెట్టుకున్నారు ఆదివారం నారాయణపేట మూడో వార్డులో తన సొంత ఖర్చుతో గుంతలమైన రోడ్లను మట్టి వేసి రోడ్డును బాగు చేశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజ లకు తాను గెలిచిన వెంటనే వార్డులో గుంతల మయమైన రోడ్లను మట్టి వేసి బాగు చేయించారు దీంతో కాలనీ వాసులు తన దృష్టికి తీసు కురావడంతో కాలనీలో గుంతలమైన రోడ్డును మట్టి వేసి గుంతలను పూడ్చి రోడ్డును వేయించినట్లు ఆమె తెలిపారు ఇది ఇంకా మేము ప్రమాణస్వీకారం చేయక పోయినా కూడా వార్డు ప్రజల కు మాట ఇవ్వడంతో మట్టి రోడ్డు వేయించడం జరిగింద న్నారు అంతే కాకుండా గతం లో తాను కౌన్సిలర్ గా ఉన్నా లేకున్నా కూడా వార్డు అభి వృద్ధి కోసం ఎంతో కృషి చేశా నని ఆమె గుర్తు చేశారు అదే విధంగా తన కుమారుని పేరు పై కాకర్ల సురేష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు గతంలో తాను కౌన్సిలర్ గా ఉన్న ఎంతో అభివృద్ధి చేశా నని మరి ఇప్పుడు మూడో వార్డును సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్ది కాలనీవా సులకు మంచినీరు రోడ్డు సమస్యలను పరిష్కరిం చేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముందుగా మట్టి రోడ్డును వేయించడం జరిగిం దని ఆమె తెలిపారు వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

## ఆంజనేయస్వామి ఆలయ కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ

అందరం కలిసి అభివృద్ధి చేసుకుందాం

ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నింగిరెడ్డి



నారాయణపేట మార్చి 22 (లోకల్ గైడ్):ఉట్కూర్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో కమ్యూ నిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ డి కే అరుణ మంజూరు చేసి న 10 లక్షల వ్యయంతో ఆది వారం ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి. నింగిరెడ్డి సర్పంచ్ రేణుకా భరత్,మాజీ జెడ్పీటీసీలు అరవింద్,సూర్య ప్రకాష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రాధా కృష్ణగౌడ్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల నిధు లు కేటాయించిన ఎంపీ డి కే అరుణ కు కృతజ్ఞతలు తెలి పారు.ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం తో శుభకార్యాలు చేసుకు నేందుకు వీలు అవుతుందని అన్నారు.అందరం కలిసి ఎంపీ సహకారంతో ఆంజనే య స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్రమేష్,జనార్ధన్ రెడ్డి,నర్సింహ గౌడ్,రమేష్, లక్ష్మారెడ్డి,మంగమ్మ తది తరులు పాల్గొన్నారు.

## పోలీసును తోసి సినీ పక్కీలో పరార్ అయిన దొంగ



నారాయణపేట మార్చి 22 (లోకల్ గైడ్):నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రం లో శనివారం అర్ధరాత్రి దొంగ పోలీసును తోసి సినీ పక్కీలో పరార్ అయిన సంఘటన జరిగింది.మండల కేంద్రంలో అనుమానంగా తిరుగుతున్న ఒక కారును గస్తీ పోలీసులు గమనించి పోలీసు వాహనా న్ని ఆ కారుకు అడ్డు పెట్టడం తో కారులో ఉన్న వ్యక్తి పారి పోయే ప్రయత్నం చేశాడు. రోడ్డుకు అడ్డు పెట్టిన స్టాప్ బోర్డులను కారు వేగంగా ఢీ కొట్టడంతో కారు అక్కడే ఆగి పోయింది.ఒక కానిస్టేబుల్ కారులో ఉన్న వ్యక్తిని పట్టు కునే ప్రయత్నం చేయగా కాని స్టేబుల్ ను బలంగా తోసేసి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ముళ్ళ పొదలనుంచి పరార్ అయ్యాడు.ఈ విష యంపై ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ కర్ణాటక ప్రాం తానికి చెందిన కొంత మంది దొంగలు మాగనూర్,కృష్ణ మండలాల్లో గొర్రెలు,మేకలు దొంగలిస్తుంటారని తెలిపా రు.అందులో భాగంగా ఒక వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని కారు లో రాత్రి 2 గంటల ప్రాంతం లో మాగనూర్ లోని గొర్రెలు, మేకలు ఉన్న ఇళ్ల ముందు ఆగాడని తెలిపారు.గస్తీ పోలీ సులు అటువైపు రావడం అనుమానంగా ఉన్న కారును తనిఖీ చేసే ప్రయత్నం చేయ గా ఆవ్యక్తి కారును వేగంగా రాయచూరు వైపు తీసుకెళ్లా డని తెలిపారు.వెంటనే స్పం దించిన పోలీసులు స్టాప్ బోర్డులను అడ్డుపెట్టారని చెప్పారు.వేగంగా వచ్చిన కారు బోర్డులను ఢీ కొని ఆగి పోయిందని ఉమేష్ అనే కానిస్టేబుల్ ఆ వ్యక్తిని పట్టు కునే ప్రయత్నం చేయగా బలంగా తోసి పరార్ అయ్యా డనీ తెలిపారు.ఈ ఘటనలో కానిస్టేబుల్ కు స్వల్ప గాయా లు అయ్యాయనీ తెలి పారు.కారు నెంబర్ ప్రకారం కర్ణాటకకు చెందినదిగా గుర్తిం చి దర్యాప్తు చేస్తున్నట్లు తెలి పారు.

## ప్రధాని నరేంద్రమోడీ కి అభినందనలు నందు నామాజీ



నారాయణపేట మార్చి 22 (లోకల్ గైడ్):ప్రజాస్వామ్య భారత దేశంలో అత్యధిక కాలం పాలించిన ప్రజా నాయకుడు దేశ ప్రధాని నరేంద్రమోడీ రికార్డు సృష్టించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ప్రధాని నరేంద్రమోడీ కి ఒక ప్రకటన లో అభినందనలు తెలిపా రు.నరేంద్రమోడీ సీఎం,పి ఎం గా మార్చి 22 ఆదివారం నాటికి ప్రభుత్వం అధినేతగా 8 వేల931 రోజులు పూర్తి చేసుకోవడం గర్వకారణం అన్నారు.ఇది వరకు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామిల్లింగ్ పేరున ఉన్న 8వేల930 రోజుల రికార్డును ప్రధాని మోదీ అధిగమించారని అన్నా రు.అక్టోబర్ 7,2001న మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రస్తానం ప్రారంభించి 13 ఏళ్లపాటు తిరుగులేని నాయ కత్వాన్ని అందించి 2014 లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి మూడు సార్లు వరు సగా లోకసభ లో విజయం సాధించి రికార్డు సృష్టించడం దేశ ప్రజల సౌభాగ్యమ న్నారు.ప్రధాని నరేంద్రమోడీ కి భారత్ ను విశ్వగురుగా నిలుపడంలో దేశ ప్రజలంతా అండగా ఉండాలని కోరారు.

## పూలేఅంబేద్కర్ జయంతుల సందర్భంగా కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు జయప్రదం చేయండి.

జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 22. (లోకల్ గైడ్)మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతుల సందర్భంగా కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. ఈనెల 28 న నల్లగొండలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కందుకూరి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మహనీయుల ఆశయాలను కొనసాగించడానికి భావితరాలకు సామాజిక వివక్ష, అన్యాయాలు, దళితుల సంక్షేమం , అభివృద్ధి అంశాలపై సమగ్ర చర్చలు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నేటికీ కుల వివక్ష తీవ్రమైన రూపం దాలుస్తోందని, కులంమతం పేరుతో సమాజంలో విభజనలు సృష్టించే కుట్రలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు, కులదురహంకార హత్యలు, కులాంతర వివాహాలపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. సమాన అవకాశాలు దళితులకు అందకుండా అడ్డంకులు సృష్టించే పరిస్థితులు బహిరంగంగా కనిపిస్తున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో పూలేఅంబేద్కర్ జనజాతర ద్వారా కులరహిత సమానత్వం కోసం సామాజిక సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరిసరాములు, జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను, ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు దోరేపల్లి మల్లయ్య, యేసు, నల్ల రామస్వామి బొంగరల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వారాహి సిల్వర్ జ్యువెలరీ ను ప్రారంభించిన సినీనటుడు తేజ సజ్జ, మరియు సినీనటి మీనాక్షి చౌదరి

బిమార్చి 28న వారాహి సిల్వర్ జ్యువెలరీ కెపి హెచ్ బి లో గ్రాండ్ ఓపెనింగ్



కుత్బుల్లాపూర్ మార్చి 22 (లోకల్ గైడ్ ప్రతినిధి)వారాహి సిల్వర్ జ్యూవెలరీ ఘనంగా ప్రీ-లాంచ్ ప్రెస్ మీట్ ని ఐటీసీ కోహినూర్ లో నిర్వహించింది. వారాహి సిల్వర్ జ్యూవెలరీ ఫ్లాన్షిప్ స్టోర్ ను మార్చి 28న వారాహి సిల్క్స్, 1వ అంతస్తు, మెట్రో పిలర్ ఏ756 ఎదురు, కెపిహెచ్ బి లో జరగబోయే గ్రాండ్ ఓపెనింగ్ కు ముందుగా ఆసక్తిని పెంచుతూ.. ఈ కార్యక్రమానికి అతిథులుగా హీరోయిన్ మీనాక్షి చౌదరి, హీరో తేజ సజ్జ పాల్గొని వారాహి సిల్వర్ జువెల్లరీ అదినేత మణిదీప్, స్పందనా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సిల్వర్ జువెలరీని అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారాహి సిల్వర్ జువెలరీ అధినేత మణిదీప్ మాట్లాడుతూ... ఈనెల 28వ తారీకు కేపీ హెచ్ బీలో తమ వారాహి సిల్క్ బ్రాంచ్ మొదటి అంతస్తులో వారాహి సిల్వర్ జ్యువెలరీని ఘనంగా ప్రారంభి స్తున్న సందర్భంగా ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వ హించామన్నారు. హీరో తేజ మాట్లాడుతూ... ప్రస్తుతం బంగారం రేటు విపరీతంగా ఉంది.. సిల్వర్ జ్యువలరీ కూడా మార్కెట్లో మంచి ట్రెండ్ గా ఉంది.. అమ్మాయిలకు, అబ్బాయిలకు, ఇద్దరికీ సిల్వర్ జ్యువెలరీ అనేది మంచిగా సెట్ అవుతుందన్నారు. బంగారం అంటే ఎంతో నమ్మకం కలిగి ఉండాలన్నారు. తమ మదర్ కూడా చిన్నప్పటి నుంచి ఒకరి దగ్గరే ఎన్నో సంవత్సరాలుగా బంగారం కొంటూ వచ్చారన్నారు. సినీనటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ... బంగారం, వెండి ఆడపిల్లల నుంచి వేర్వేరుగా చూడలేమని, బంగారం అంటే అమ్మాయి, అమ్మాయి అంటే బంగారంలాగా అనుబంధం ఉంటుందన్నారు. వారాహి సిల్క్స్ వారు ఇంతకు ముందు ఆల్రెడీ నమ్మకాన్ని పొందారు.. ఇప్పుడు వారాహి సిల్వర్ జ్యువెలరీలో అడుగు పెడుతూ వాళ్ల నమ్మ కాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ జ్యువలరీ మార్కెట్లోకి రావడం అభినందనీయమన్నారు. కస్టమర్ల కోసం అద్భుతమైన ఆఫర్లు... రూ.1,50,000 కొనుగో లుపై: రూ.50,000 వోచర్, గోల్డ్ అండ్ సిల్వర్ కాయిన్, రూ.1,00,000 కొనుగోలు పై రూ.30,000 గిఫ్ట్ వోచర్, సిల్వర్ కాయిన్, రూ.50,000 కొనుగోలుపై రూ. 15,000 గిఫ్ట్ వోచర్, సిల్వర్ కాయిన్ ఉచితం. ఆఫర్ ఏప్రిల్ 12 వరకు వర్తిస్తుందన్నారు. మెగా లక్కీ డ్రా ద్వారా కారు మరియు ఫ్రిజ్ గెలుచుకునే అవకాశం ఉంది ఈలక్కీ డ్రా ఏప్రిల్ 30వ నిర్వహించబడుతుంది.

## పేద విద్యార్థులపై అవాకులు చవాకులు పేలుతున్న గరికపాటి పై చర్యలు తీసుకోవాలి.

ఐద్వాజిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 22. (లోకల్ గైడ్)పేద విద్యార్థుల ఆత్మగౌరవాణి దెబ్బతీయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలపై అపనిందలు మోపుతూ వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్ చేసినారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని సుందరయ్య భవనంలో ప్రకటన విడుదల చేసినారు. ప్రవచనాల పేరుతో పిల్లలపై అసభ్యంగా అవమానకరంగా మాట్లాడిన గరికపాటి మాటలు పూర్తి అవమానకరంగా ఉన్నవి విద్యార్థులను శోభనం పెళ్లి కొడుకు తో పోల్చడం అనేది విద్యార్థుల లోకాన్ని అవమానించడమే అని ఆమె అన్నారు పేద పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని చెప్పడం వారు పేదరికాన్ని ఎగతాళి చేయడమేనని అన్నారు దేశవ్యాప్తంగా అమలవుతున్న మధ్యాహ్న భోజనం విద్యార్థుల హాజరు పెరగడానికి డ్రాప్ అవుట్ తగ్గించడానికి పౌష్టికాహారం లోపాన్ని తగ్గించడానికి అని ఆమె అన్నారు పేద పిల్లలకు అందించే భోజనం పై అలా మాట్లాడడం దుర్మార్గమని ఆమె అన్నారు.

## రంజాన్ వేడుకల సందర్భంగా ముజ్జుద్దీన్ను కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఉమారాణి ఇప్పంను

తన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు



లోకల్ గైడ్: కామారెడ్డి ప్రతినిధి మార్చ్ 22:కామారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల అయిపోయిన తర్వాత కూడా బహిరంగంగానే ఇంకా కొనసాగుతున్న కాంగ్రెస్- మిత్ర బంధం...రంజాన్ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముజిబోద్దీన్ ఇంటికెళ్లిన కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్,జిల్లా ఉపాధ్యక్షురాలు ఇప్ప ఉమారాణి-శ్రీనివాస్.. ఈ కార్యక్రమంలో దీ=ూ పార్టీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాల్గొనడం జరిగింది..

## సకాలంలో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేసిన ఏఐవైఎఫ్ జిల్లా సెక్రెటరీ ముదాం ప్రవీణ్

సయ్యద్ అబ్దుల్ కి సకాలంలో రక్తం అందజేత

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



లోకల్ గైడ్:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో సయ్యద్ అబ్దుల్ (30) రక్తహీనతతో బాధపడుతుండడంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో ఆలిండియా యూత్ ఫెడరేషన్,సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ముదాం ప్రవీణ్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ అబ్దుల్ కి శరీరంలో రక్తం మూడు శాతానికి పడిపోవడంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాత ముదాం ప్రవీణ్ కు అభినందనలు తెలియజేశారు.

## కొత్త కావడిగుండ్లలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జనరల్ బాడీ సమావేశం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :మండలంలోని కొత్త కావడిగుండ్ల గ్రామంలో ఆదివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీ కార్యదర్శి కంగాల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి పార్టీ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు ముఖ్య నేతృత్వం వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజులు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో సామాన్యులకు, రైతులకు ఒరిగింది ఏమీ లేదని వారు విమర్శించారు. ముఖ్యంగా పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని, పెన్షన్ల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త కావడిగుండ్ల గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తత, తాగునీటి ఎద్దడి వంటి మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మార్చి 23న విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించాలని, ఆ రోజు సాయంత్రం అశ్వారావుపేట లో నిర్వహించే కాకడాల ప్రదర్శనను భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాడిశ లక్ష్మణ్ రావు, వార్డు మెంబర్ వాసం పోతురాజు, ప్రగతిశీల మహిళా సంఘం మండల కార్యదర్శి కంగాల భూలక్ష్మి, ప్రగతిశీల యువజన సంఘం మండల నాయకులు కొమరం లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. వారితో పాటు పార్టీ గ్రామ కమిటీ సభ్యులు కణితి గోపాలరావు, కొమరం లక్ష్మి, సోడెం పౌల్ రాజు, కంగాల చిన్న వంగరావు, కణితి పెద్ద జోగారావు, జెడ్డి బుచ్చయ్య, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టు విడని విక్రమార్కుల్లా పనిచేయాలి పార్టీ విధేయులకే అధిష్టానం పట్టం కట్టింది

బాధ్యతలు చేపట్టిన జిల్లా కమిటీ కార్యవర్గం

నియామక పత్రాలు అందజేస్తున్న డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి

ప్రజల్లో పనిచేసే నాయకులు ప్రజల గుండెల్లో ఉంటారు

నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ కార్యవర్గాని శాల్వాలతో, పూలమాలతో ఘనంగా సన్మానం




వనపర్తి (లోకల్ గైడ్ )మార్చి22ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజలకు, కార్యకర్తలకు వెన్నంటూ ఉంటూ పట్టు వీడని విక్రమార్కుల్లాగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి సూచించారు. ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పూర్తిస్థాయి కమిటీతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి హాజరై పాల్గొన్నారు. నూతనంగా నియమించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గాని నియామక పత్రాలు ఇచ్చి, శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించిందని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి, గ్రామ కమిటీలను మండల కమిటీలను నియమించాలని సూచించడం జరిగింది అన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ ఆరు అంశాలపై సమీక్షించడం జరిగిందన్నారు. మొదటగా జిల్లా పార్టీ కార్యాలయాన్ని త్వరలోనే నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రతిపాదించగా కమిటీ సభ్యులందరూ ఆమోదించడం జరిగిందని అన్నారు. కొత్తగా నియమించిన జిల్లా కమిటీ సభ్యులు ప్రజల కోసం, కార్యకర్తల కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. లేనియెడల వారి పనితీరును బట్టి సమలోచనచేసి మార్పులు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. పదవులను అలంకరణప్రాయంగా చూడొద్దని క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజల మనసు గెలవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ డెలికేట్ శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, బ్రహ్మచారి, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, చిర్ల జనార్దన్ సాగర్, కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షులు ఆదిత్య, పాండు సాగర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు యాదగిరి, పర్వతాలు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి భక్తులకు సేవలు అందించనున్న పెన్షనర్స్ అసోసియేషన్




భద్రాచలం : లోకల్ గైడ్ :ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు 21 మార్చి 2026న సంఘం డివిజన్ కార్యాలయంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 27 మార్చి 2026న భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం సంఘం తరపున పానకం, వడపప్పు, మంచినీళ్ల ప్యాకెట్లు, పుచ్చకాయ ముక్కలు, మజ్జిగ ప్యాకెట్లు, తాటి ముంజలు తదితరాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి 26 మార్చి 2026 గురువారం సాయంత్రానికి కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరై ఏర్పాట్లలో పాల్గొనాలని, అలాగే 27న శుక్రవారం ఉదయం 9 గంటలకల్లా అన్ని పెన్షనర్స్ కార్యాలయానికి చేరుకుని సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సంఘం నాయకులు కోరారు. భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కే ఎస్ఎల్ వీ ప్రసాద్, కోశాధికారి డీ కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ సందర్భంగా ఇమామ్ లకు ఘనంగా సన్మానం భారతి చారిటబుల్ ట్రస్ట్ వరంగల్ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి(లోకల్ గైడ్ న్యూస్):డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ వరంగల్ రామన్నపేట వారు రంజాన్ మాస సందర్భంగా ఇమామ్ లకు సన్మానం చేశారు. కాకతీయ టాకీస్ వద్ద ఉన్నటువంటి మసీదు ప్రాంతంలో ట్రస్టు చే ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు. మేనేజింగ్ ట్రస్టి డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వీరి సేవలు అమోఘమని, నిత్యము ఉదయం 5.00 గంటలకు మరియు మధ్యాహ్నం 1.00, సాయంత్రం 4.00 గంటలకు రాత్రి 7.00 గంటలకు నిత్యము నవాజ్ చదువుతూ దైవం పై ఉన్న భక్తిని అలాగే ముస్లిమ్స్ వాళ్ళందరిని ప్రార్థనకు చైతన్య పరచడంలో భాగంగా వీరి సేవలు అమోఘం అని కొనియాడారు.ఈ సందర్భంగా వీరి శ్రమను గుర్తించి ట్రస్ట్ చే శాలువా,బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ తో పాటు సభ్యులు నల్ల సత్యనారాయణ, రామ శ్రీనివాస్, ముస్లిం పెద్దలు ఎండి యాసీన్, ఎండి. ఇక్బాల్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణం దంపతులకు ఘన సన్మానం



జిల్లా ప్రతినిధి మార్చి(లోకల్ గైడ్ న్యూస్):చందా నాగభూషణం శోభారాణి దంపతులను సన్మానించిన అంజయ్యస్వామిసిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య నాయకులు చందా నాగభూషణం శోభారాణి దంపతులను సన్మానించిన ఆధ్యాత్మిక వేత్త వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందా నాగభూషణం శోభారాణి దంపతులు సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఇటీవల ప్రజ్ఞాపూర్ శ్రీ పార్థిశ్వర స్వామి ఆలయంలో లక్ష రుద్రాభిషేకం కార్యక్రమం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు, లోక కల్యాణం కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి లక్ష రుద్రాభిషేకం అనంతరం లక్ష రుద్రాక్షలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు వారికి చిరు సన్మానం చేసి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ లడ్డు ప్రసాదం, కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రసాదం ,జ్ఞాపక అందజేయడం జరిగిందని అన్నారు.

## వినియోగదారులకు నాణ్యతమైన అభరణాలు అందించాలి కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి

కామారెడ్డిలో ఎగ్జిబిషన్ అండ్ సెల్ ప్రారంభించిన వైస్ చైర్ పర్సన్



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతి నిది మార్చ్ 22: వినియోగదారులకు నాణ్యమైన అభరణాలను అందించాలని కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జోయాలుక్కాస్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ అండ్ సెల్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వినియోగదారుల నమ్మకాన్ని చురగొన్నప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. జోయాలుక్కాస్ కంపెనీ వారు వినియోగదారులకు నాణ్యమైన అభరణాలతోపాటు ఆధునిక కాలంలో మహిళల అభిరుచులకు తగ్గట్టుగా నాణ్యమైన అభరణాలను తయారుచేసినట్లయితే వ్యాపారం పెరుగుతుందన్నారు. నాణ్యమైన వస్తువులు ఇచ్చి వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనాలన్నారు. జోయాలుక్కాస్ నిజాంబాద్ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి సత్యా కన్వెన్షన్ లో మూడు రోజులపాటు ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ రీజినల్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్, జోయాలుకాస్ కంపెనీ ప్రాంతీయ అధికారి సునీల్ పిఎస్, ప్రాంతీయ మేనేజర్ సిజ్జు సీజే, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కరుణాకర్, జోయాలుక్కా సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి22(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా లోని ఆత్మకూరు మండలం తిరుమలగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదివారం సందర్శించి పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని 10వ, 8వ, తరగతి విద్యార్థినులతో మాట్లాడి, వారి చదువు ప్రగతిని, పరీక్షలకు సన్నద్ధతను గురించి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని, లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కృషి చేయాలని సూచించారు.అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినుల కోసం తయారు చేస్తున్న భోజనాన్ని కూడా పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రత్యేక అధికారి వాసవి కలెక్టర్‌కు వివరాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన తిలక్ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కాంట చౌరస్తా వద్ద ఆదివారం అల్పాహారం పంపిణీ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులు సుమారు 300 మందికి అల్పాహారం పంపిణీ చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.పెళ్లిరోజు,పుట్టినరోజు,పెద్దల జయంతి,వర్ధంతి లాంటి తదితర కార్యక్రమాలకు కుటుంబ సభ్యుల పెద్దల పేర్లతో పేదలకు అల్పాహారం పంపిణీ చేయవచ్చు అని,దాతలు ముందుకు వచ్చి సేవ కార్యక్రమంలో పాల్గొనాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్,రత్నం రాజం,గెల్లి జయరాం యాదవ్,కోడి రమేష్,గంట శ్రీనివాస్,భోగ శ్రీనివాస్,గరిగె రాజ్ కుమార్,ముత్తె వెంకట రాజం,మాదరవెని రాజేందర్,డోలి సుకుమార్,తిప్పారం రాజయ్య,శంకర్ గౌడ్,నరేష్,శ్రీనివాస్,లింగయ్య,సత్తయ్య,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి వాసికి పద్మశాలి ఉగాది పురస్కారం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన అమ్మఒడి అన్నదాత ఎన్జీవో ప్రాజెక్టు బ్రాంచ్ మేనేజర్ హనుమాండ్ల మధుకర్ కు పద్మశాలి ఉగాది పురస్కారం అవార్డు లభించింది .హైదరాబాదులోని ఎల్బీనగర్ కెబిఆర్ కన్వెన్షన్ హాలులో పద్మశాలి వి యాపార్ టెక్స్ టైల్ లైఫ్ స్టైల్ ఎక్సపోజ్,తెలంగాణ ప్రభుత్వం బాషా సాంస్కృతిక శాఖ,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం,తెలంగాణ చేనేత ఐక్య వేదిక అద్వర్యంలో రాష్ట్రంలోని వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి పద్మశాలి ఉగాది పురస్కారాలు అందజేసారు.సినీ నటులు,మాజీ మంత్రి బాబు మోహన్,ఇండియన్ రైల్వేస్ సర్వీసెస్ అధికారి కోట్ల ఉదయ్ నాధ్,రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్,ఫ్రోగ్రామ్ డైరెక్టర్ ఇప్పలపల్లి రమేష్ ల చేతుల మీదుగా హనుమాండ్ల మధుకర్ ఉగాది పురస్కారం అవార్డు అందుకున్నారు.

## వేముల మానసకు పద్మశాలి ఉగాది పురస్కార అవార్డు.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన వేముల మానస కు పద్మశాలి ఉగాది పురస్కార అవార్డు లభించింది.ఆమే రామాయణంలో 2వేల8వందల శ్లోకాలు150 నిమిషాల్లో చెప్పినందుకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ రికార్డు సాధించినందుకు శనివారం రాత్రి హైదరాబాద్ ఎల్బీనగర్ లో సినీ నటుడు బాబుమోహన్ చేతుల మీదుగా ఉగాది పురస్కార అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖులు వ్యాపారవేత్తలు విద్యావేత్తలు మేధావులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

## కలెక్టరేట్ ముందు రామన్నగూడెం ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటం!

నిరవధిక దీక్షతో కదులుతున్న యంత్రాంగం

ఏడవ రోజుకు చేరిన నిరవధిక దీక్షలు



అశ్వారావుపేట లోకల్ గైడ్ : రామన్నగూడెం గ్రామ ఆదివాసీల భూ సమస్య ఇప్పుడు ఒక పెను ఉద్యమంగా మారుతోంది. తమ పూర్వీకుల కాలం నుండి సాగు చేసుకుంటున్న భూములను కాపాడుకునేందుకు, ఆదివాసీలు గత ఏడు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆదివాసీ ఆత్మగౌరవ నిరవధిక నిరాహార దీక్ష ను కొనసాగిస్తున్నారు. మండలంలోని మొత్తం 20 రెవెన్యూ గ్రామాలలో ఒకటైన లంకాలపల్లి గ్రామం ఇప్పుడు వివాదానికి కేంద్రబిందువైంది. గతంలో సరిహద్దుల గుర్తింపు సమయంలో జనాభా లేరనే సాకుతో ఈ గ్రామానికి సంబంధించి సర్వే నిర్వహించలేదు, కనీసం నక్షా కూడా సిద్ధం చేయలేదు. లంకాలపల్లి గ్రామాన్ని మాత్రమే గెజిట్ ద్వారా కలుపుకునేందుకు నోటిఫికేషన్ ఇచ్చింది. రామన్నగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలోని ఎటువంటి భూములను కూడా అటవీశాఖ కలుపుకునేందుకు ఎటువంటి నోటిఫికేషన్లు కూడా ఇంతవరకు ఇవ్వలేదు. లంకలపల్లి రెవిన్యూ లో ఎంత భూమి ఉన్నది అని కూడా ఇంతవరకు సర్వే చేయలేదు. రామన్నగూడెం పట్టా భూములను ఫారెస్ట్ వారు అక్రమంగా కలుపుకొని లంకాలపల్లి రెవెన్యూ పేరును వాడుకుంటున్నారు. ఇదే అదనుగా అటవీ శాఖ రామన్నగూడెం భూములను అక్రమంగా కలుపుకొని ఇప్పుడు జరుగుతున్న రామన్నగూడెం ఆదివాసి గిరిజనుల భూ ఉద్యమానికి కేంద్రబిందువైంది. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో విచారణ జరిపించి రామన్నగూడెం ఆదివాసీల వద్ద ఉన్న పట్టా హక్కుల ప్రకారం తమ భూములను తమకు అప్పగిస్తే జరుగుతున్న ఆందోళనలకు ఫుల్ స్టాప్ పెట్టవచ్చని రామన్నగూడెం ఆదివాసీలు స్పష్టం చేస్తున్నారు. కేవలం లంకాలపల్లి రెవెన్యూ పరిధిలోని భూములను మాత్రమే సర్వే చేసి గుర్తించాల్సి ఉండగా, రామన్నగూడెం గ్రామ రెవిన్యూ భూములు పట్టా భూములను కూడా అటవీ భూములుగా చిత్రీకరించడంపై ఆదివాసీలలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

### మల్లు భట్టి విక్రమార్క గారి హామీ ఏమైంది?

గతంలో (జూలై 17, 2022న) రామన్నగూడెంలో జరిగిన సభలో నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివాసీల భూ సమస్యను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. నాడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పిన మాటలను ఆదివాసీలు నేడు గుర్తు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సమస్యను ప్రభుత్వం విస్మరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మా భూమి మా హక్కు అంటూ సాగుతున్న ఈ పోరాటానికి ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మీడియా మిత్రులు, తెలంగాణ ఉద్యమకారులు మద్దతు తెలపాలని రామన్నగూడెం రైతులు వేడుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆత్మగౌరవ దీక్ష మరిన్ని రోజులు కొనసాగితే అది ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బానోత్ నవ్యకు లకావత్ గిరిబాబు ఘనంగా నీవాళ్లు




ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, మార్చి 22 : కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో ఇటీవల మరణించిన బానోత్ నవ్య దశ దిశ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి ఘనంగా నీవాళ్లు అర్పించిన బీ ఆర్ ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు. నవ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియపర్చీ, మనోధైర్యాని చేకూర్చినాడు. ఈ కార్యక్రమం లో కారేపల్లి మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం
# తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా బి అరవింద్ స్వామి



వనపర్తి రూరల్ (లోకల్ గైడ్) మార్చి 22బిసి రాష్ట్ర కార్యాలయం లోని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ ,రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా బి అరవింద్ స్వామి ని నియమించడం జరిగింది యువ శక్తికి ప్రతీకగా అరవింద్ స్వామి నియామకం బీసీ ఉద్యమానికి నూతన అధ్యాయంబీసీ సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అరవింద్ స్వామి నియామకం రాష్ట్రవ్యాప్తంగా విశేష చర్చనీయాంశంగా మారింది. అతి చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయి బాధ్యతలను చేపట్టడం ద్వారా ఆయన యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచారు. ఈ నియామకం బీసీ ఉద్యమ చరిత్రలో ఒక కీలక మలుపుగా, భవిష్యత్ దిశను నిర్దేశించే నిర్ణయంగా విశ్లేషించబడుతోంది.వనపర్తి జిల్లా నుంచి వచ్చిన అరవింద్ స్వామి విద్యార్థి దశ నుంచే సామాజిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ, బీసీ వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేశారు. విద్యార్థి ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర, సామాజిక సమస్యలపై లోతైన అవగాహన, ప్రజలతో ఏర్పరచుకున్న బలమైన అనుబంధం, ఆయనను ఈ కీలక బాధ్యతలకు అర్హుడిగా నిలిపాయి. క్రమశిక్షణ, అంకితభావం, సేవా తపన, ఈ మూడు లక్షణాలు ఆయన నాయకత్వానికి పునాది రాళ్లుగా నిలుస్తున్నాయి.బీసీ సంక్షేమ ఉద్యమం గత కొన్ని దశాబ్దాలుగా అనేక సామాజిక మార్పులకు కారణమైంది. ముఖ్యంగా ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ఈ ఉద్యమం మరింత బలోపేతమై, అనేక మంది నాయకులను తీర్చిదిద్దింది. రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన పలువురు నాయకులు తరువాత ప్రజాప్రతినిధులుగా ఎదిగి, ఎమ్మెల్యేలుగా, ఎంఎల్సీ లుగా ప్రజాసేవలో విశేష పాత్ర పోషించారు. ఈ నేపథ్యం లో యువ నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాలనే దృఢ సంకల్పంతో అరవింద్ స్వామికి ఈ బాధ్యతలు అప్పగించడం ఒక సానుకూల, దూరదృష్టి గల నిర్ణయంగా భావించవచ్చు.ఈ నియామక ప్రక్రియలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి మార్గదర్శకత్వం కీలకంగా నిలుస్తూ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి ర్యాగ అరుణ్ గారు కూడా క్రియాశీలక పాత్ర పోషించి, యువ నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడంలో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు. వారి సమిష్టి కృషి ఫలితంగా ఈ నియామకం సాధ్యమైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సర్పంచ్ దబ్బకట్ల సుమన్
# ఆధ్వర్యంలో పూసూరులో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం



ములుగు జిల్లా, వాజేడు : లోకల్ గైడ్ : ములుగు జిల్లా వాజేడు మండలంలోని పూసూరు మరియు ఏడుజర్లపల్లి గ్రామ పంచాయతీలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమై గ్రామాల అభివృద్ధికి వేగం పెరిగింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు మంజూరు కావడంతో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పూసూరు గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం రూ 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా, సర్పంచ్ దబ్బకట్ల సుమన్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన సర్పంచ్లు బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాల కాలంలో లేని అభివృద్ధి ప్రస్తుతం జరుగుతోందని పేర్కొంటూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతిపక్ష పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు.అదే సమయంలో, గోదావరి తీరంలో రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తోలెం రవీందర్, కాంగ్రెస్ నాయకులు జాడి ఎల్లయ్య, వాసం హరికృష్ణ, జనగం కేశవరావు తదితరులు పాల్గొన్నారు. ఇక ఏడుజర్లపల్లి గ్రామ పంచాయతీలోని ముత్తారం కాలనీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణ పనులను బీజేపీ సర్పంచ్ అట్ట మమత ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు కందుల రామ్ కిషోర్ మాట్లాడుతూ మండలంలో సుమారు 90 రోడ్ల నిర్మాణానికి రూ.3.55 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల సర్పంచులు నాణ్యమైన రోడ్లు నిర్మించి గ్రామాభివృద్ధిని మరింత మెరుగుపరచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సాగి సీతారామరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరి నిందితుల అరెస్ట్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కళాశాల రోడ్డులో యువకుడిని హత్య చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు మంచిర్యాల సిఐ ప్రమోద్ రావు తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల19న మంచిర్యాల కాలేజీ రోడ్డులో దీపక్ (35)అనే యువకుడి హత్య కేసులో నిందితులు కాజీపేట మండలం పల్లెంగూడ నివాసి భీమిని సంజీవ్,మహారాష్ట్ర అహేరి నివాసి సీడం దీపక్ లను ఆదివారం అరెస్టు చేసినట్లు మంచిర్యాల సిఐ తెలిపారు.నిందితుల వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకొని నిందితులను మంచిర్యాల కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నిందితులకు14రోజుల రిమాండ్ విధించగా,వారిని లక్షెట్ పేట సబ్ జైలుకు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు.

# అధికారమే లక్ష్యంగా పని చేయాలి:బిజెపి నేతలు




నారాయణపేట మార్చి 22:(లోకల్ గైడ్)తెలంగాణలో బిజెపి అధి కారమే లక్ష్యంగా పని చేయా లి ముఖ్య వక్తలు బిజెపి రాష్ట్ర నాయకులు విద్యాసా గర్ రెడ్డి, సోల్కార్ పిలుపు నిచ్చారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపా ధ్యాయ ప్రశిక్షణ మహాభి యాన్ జిల్లా కార్యశాల జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలు బిజెపి సీనియర్ నాయకులు విద్యాసాగర్ రెడ్డి, సోల్కర్ బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజి, రాష్ట్ర నాయ కులు రతంగ్ పాండు రెడ్డి బీజేపీ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ బొక్క బలరెడ్డి ,బీజే పీ కొడంగల్ నాయకులు పూనమ్ చంద లాహో టి,బంటు రమేష్ , బీజేపీ నారాయణపేట మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేతా సత్య యాదవ్ ,వైస్ చైర్మన్ మంజు ల జి ఆర్ రెడ్డి ప్రధాన కార్య దర్శి తిరుపతి రెడ్డి,జిల్లా పదాదికారులు,మండల అధ్యక్షులు, సర్పంచలు ,వార్డ్ మెంబర్ల,మున్సిపల్ కౌన్సి లర్లు,నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లో బిజెపి అధికా రమే లక్ష్యంగా పని చేయా లని పిలుపునిచ్చారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

### రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించాలి
### కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, మార్చి 22 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తోంది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేసింది 2026,27 సంవత్సరానికి అసెంబ్లీలో మూడోసారి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ 3,24,233 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో శాఖల వారి కేటాయింపులు చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంకెల గారడి తప్ప ప్రజా సంక్షేమానికి ఏమాత్రం చిత్తశుద్ధి కనిపించట్లేదు సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు,ఆదివారం కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు 6 గ్యారెంటీలు 420 హామీల అమలకు 50 వేల 713 కోట్ల రూపాయలు ఏమాత్రం సరిపోయేది కాదు తక్షణమే బడ్జెట్ నిసవరించాలని ఆయన అన్నారు.వృద్ధులకు వితంతువులు 4000 పెన్షన్,వికలాంగుల 6000 వేల పెన్షన్ మహిళలకు 2500. భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి 12,000 ఊసే లేదు,ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పలేదు వ్యవసాయ రంగానికి కేటాయించిన 23 వేల179 కోట్ల రూపాయలు కేటాయింపు చూస్తా ఉంటే వ్యవసాయ రంగంపై ప్రభుత్వానికి ఉన్నశ్రద్ధ తెలుస్తుంది మానవ అభివృద్ధికి దేశ అభివృద్ధి కి ఎంతో అవసరమైన విద్యారంగ అభివృద్ధికి కేటాయింపు నామ మాత్రమే ప్రభుత్వం విద్య రంగాన్ని కాపాడాల్సిన వారే బడ్జెట్ కేటాయింపు చూస్తుంటే ప్రైవేటు విద్య ప్రోత్సాహం వైపే మొగ్గు చూపుతుంది తీరు తెలుస్తుంది,అధికారంలోకొస్తే సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పింది తీరా ఇప్పుడు చూస్తే, 67,000 ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు అవి కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలే ఉన్నాయి అన్ని కలిపి,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినకా విచ్చినవి కేవలం 20 వేల ఉద్యోగాలు మాత్రమే,ప్రజలు అత్యధికంగా అనారోగ్యాశీ సమస్యలు ఎదుర్కొంటున్నారు, ప్రాధాన్యత కలిగిన వైద్య రంగానికి 13,679 కోట్ల రూపాయలు,పేదల వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తుంది,బడ్జెట్లో లక్షలాది కార్మికులు ఉన్న రాష్ట్రంలో 998 కోట్ల కేటాయించటం కార్మిక సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదు అంటానికి ఇంతకంటే నిదర్శనం ఏముంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మూడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశామని చెప్తుంది ప్రాజెక్టులు.పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా సంక్షేపదకాలు సక్రమంగా అమలు చేయకుండా అప్పు చేసిన డబ్బు దేనికి ఖర్చు పెట్టారో కూడా తెలియటం లేదు ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో శాఖల వారి కేటాయింపులుచూస్తే ఉత్పత్తి రంగానికి నిధులు తగ్గిస్తూ ప్రాధాన్యత లేని రంగానికి నిధులు కేటాయించి కమిషన్ల కోసం దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకొని విధంగా వ్యవహారాలు ఉన్నాయి తల్లితగ్గిరిజన తరగతుల సంక్షేమానికి నీతులు కోతపెట్టి బడ్జెట్ అంకెల్లో సూపిస్తూ ప్రజలను గారడి చేస్తున్నారు.గత బడ్జెట్ కేటాయింపులు కూడా అక్రమంగా ఖర్చులు చెయ్యలేదు,ఉపాధి హామీ పనులకు కేంద్రం తెచ్చిన వి బి జి రామ్ జి కొత్త స్కీం ప్రకారం కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాలని నిబంధన విధించింది,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామీణ పేదలతో పాటు పట్టణ ప్రాంత ప్రజలకు కూడా 150 రోజులు పని కల్పిస్తామని రోజు కూలి 400 చెల్లిస్తామని హామీ ఇచ్చింది బడ్జెట్లో దాని ఊసు లేదు పేదలకు ఉపాధి పని దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది,కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ తులం బంగారం,విద్యార్థినులకు స్కూటీలు,ఉద్యోగ అవకాశం నిరుద్యోగులకి భృతి, రైతు రుణమాఫీ అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే వంటివి అమలు వైపుగా ఏం కనిపించట్లేదు కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం వెళ్ళబుచుతూ మోసం చేస్తూ వస్తుంది రైతు భరోసా,దళిత గిరిజన వెనకబడిన తరగతుల సంక్షేమ నిధుల్లో కూడా కోత పెడుతుంది,ఇది కోతల బడ్జెట్,కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక బడ్జెట్,అన్ని వర్గాల ప్రజలను విస్మరించిన బడ్జెట్ పునసమీక్షించి ప్రాధాన్యత రంగాలకు బడ్జెట్ను పెంచేలా ప్రస్తుత బడ్జెట్ సవరించాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు.భానోత్ బన్సీలాల్.దాసరి మల్లయ్య. తేజావత్ చందర్.దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి22(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరిలో అంతర్జాతీయ జల దినోత్సవం లో పాల్గొన్న మంత్రి సీతక్క, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,మానవ మనుగడకు నీరు అనేది ప్రాణాధారమని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లాఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి అనసూయ సీతక్క తో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కలెక్టర్



చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోకపోతే రానున్న రోజుల్లో మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, దీనిలో భాగంగా ప్రపంచ నీటి దినోత్సవాన్ని నేడు జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు.ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకున్నప్పుడే భావి తరాలకు నీటి ఇబ్బందులు ఏర్పడవని పేర్కొన్నారు. భూగర్భజలాలు పెరిగేందుకు ప్రతి ఒక్కరూ తమఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విచ్చలవిడిగా నీటిని వృధాచేయడం వల్ల నీటిని కొనుక్కునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. చెట్లు పెంచని పక్షంలో రానున్న రోజుల్లో గాలిని సైతం కొనాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలకు సమీపంలోని చెరువులను కాపాడుతూనే అడవులను కాపాడుకోవాలని, సూచించారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. వాటర్ ప్లాంట్ల పై ఆధారపడకుండా గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధమైన నీరు వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పంటలకు అధిక రసాయనిక ఎరువులను వినియోగిస్తున్నారని, వాటి వినియోగాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. రసాయనిక ఎరువులు వినియోగం పెరగడంతో క్యాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలలో మిషన్ భగీరథ నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవనానికి మూలాధారమైన పంచభూతాలైన గాలి నీరు నిప్పు ఆకాశము భూమిని ఇంత పరిశుభ్రంగా ఉంచితే మనతోపాటు భవిష్యత్ తరాలకు అంతా మేలు కలుగుతుందన్నారు. రాబోయే తరాలకు పర్యావరణం పంచభూతాలను పరిరక్షించుకోవాల్సిన ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. విలువైన నీరును వృధా చేయవద్దని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. నీటిని పొదుపుగా వాడుతూ భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇచ్చి శుద్ధమైన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లోనూ గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ద్వారా పంపిణీ చేస్తున్న శుద్ధ నీరు, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుండి వినియోగించే నీరు గురించి అధికారులు డెమో ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, మిషన్ భగీరథ ఈఈ గాయత్రి, స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి
### డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ
### మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





మధిర, మార్చి -22:లోకల్ గైడ్ :విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, దయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి

అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం



ఖమ్మం :లోకల్ గైడ్ :అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు, మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి

అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం



బోనకల్లు/ లక్ష్మీపురం:లోకల్ గైడ్ :విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలను నిర్మించడం కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ ఆయన పరిశీలన చేశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్, అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విక్రమార్క. అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాలను పరిశీలన చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు. ఇవి కేవలం భవనాలు కాదు రేపటి తరాలను ఉజ్వలంగా నిర్మించే దార్శనిక దేవాలయాలుగా ఆయన అభివర్ణించారు.



# ఫిజిక్స్ వాలా అవగాహన సదస్సు విజయవంతం.




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి22(లోకల్ గైడ్ న్యూస్):ఇండియాలోనే ప్రథమ స్థానంలో ఉన్నటువంటి విద్యాసంస్థ ఫిజిక్స్ వాలా మేనేజ్మెంట్ ఆదివారం రోజున హోటల్ హరిత కాకతీయ నందు ఫౌండేషన్, జేఈఈ, నీట్ పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఈ సదస్సుకు సుమారు 400 మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది అన్నారు. తెలంగాణ ప్రాంతానికి సంబంధించి సీఈవో అయిన డాక్టర్ ఇరుకుల్ల మునీందర్ మాట్లాడుతూ, 20 రాష్ట్రాలలో 200 బ్రాంచ్ లతో దేశంలోనే అగ్రస్థానం, విద్యావ్యవస్థ లో కొనసాగుతూ మన హనుమకొండ పట్టణంలో కూడా ఆఫ్లైన్లో బ్రాంచ్ ని ఏర్పాటు చేయబోతుంది అని తెలుపుటకు సంతోషిస్తున్నాము అన్నారు.బాగా చదువుకొని ఉన్నతమైన స్థితికి ఎదగాలనే కాంక్షతో ఉన్న ఏ విద్యార్థి నైనా సక్సెస్ చేయాలి అనే ఉద్దేశంతో ఫిజిక్స్ వాలా ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ ప్రోగ్రాం లో భాగంగా అన్ని క్లాస్ రూములు డిజిటల్ బోర్డ్స్ తో, ఏసీ క్లాస్ రూమ్లను కలిగి, ప్రతి క్లాసులో టీచింగ్ చేసిన లెక్చర్ని రికార్డింగ్ చేసి ప్రతి స్టూడెంట్ కి అదే రోజు పిడబ్ల్యు ఆప్ లో అప్లోడ్ చేయబడతాయి అన్నారు. తద్వారా ఏదైనా టాపిక్ విద్యార్థికి అర్థం కాకపోయినా కన్ఫ్యూజ్ అయిన మర్చిపోయినా రికార్డింగ్ లెక్చర్ని యాప్ లో వినడం ద్వారా పూర్తిగానేర్చుకోగలుగుతాడు అని చెప్పారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ రామన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో ఎన్నో వేల మంది సాధారణ విద్యార్థులను కూడా ఐఐటి నీట్ లలో ఉత్తమ ర్యాంకులు సాధించే విధంగా ప్రోగ్రాం చేసి అది విద్యార్థుల చేత వర్క్ చేయించడం ద్వారా అద్భుత ఫలితాలు సాధింప చేశామని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక వరంగల్ పట్టణంలో ఫిజిక్స్ వాలా ను ఏర్పాటు చేయటం ఈ ప్రాంత విద్యార్థులకు జాతీయస్థాయిలో చాలా అలవోకగా విజయం సాధించడానికి ఈ సంస్థ తోడ్పడుతుందని తెలిపారు.ఏ విద్యార్థికి అయినా ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని ఈ దశలో రెండు సంవత్సరాలు తమ సమయాన్ని పర్ఫెక్ట్ గా సద్వినియోగం చేసుకుంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని చెప్పారు.8, 9, 10 తరగతుల విద్యార్థుల కొరకు పర్ఫెక్ట్ ఫౌండేషన్ కోచింగ్ తోబాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండు సంవత్సరాల ఐఐటి జేఈఈ కోచింగ్ తో పాటు వివిధ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి ఐఐటీ నీట్ లో సీట్ రాని విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇవ్వబడును అన్నారు.ఈ ప్రోగ్రాం కి హాజరై విజయవంతం చేసిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.




# కొందుర్గు మండలం పర్వతాపూర్ లో ఈనెల 29న విగ్రహావిష్కరణ..

జర్నలిస్ట్ కేపీని ఆహ్వానించిన నిర్వాహకులు..



(లోకల్ గైడ్ షాద్ నగర్) భారతరత్నంగా.. దళిత జాతి ఆశాదీపంగా.. మరొకరు బడుగు వర్గాల కీర్తి కిరీటంగా.. ఇద్దరూ భారతావానికి ఆశగా.. శ్వాసగా.. హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పొందూరు మండలం పర్వతాపూర్ గ్రామంలో ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు విగ్రహాల ఏర్పాటు కమిటీ అధ్యక్షుడు మిదికేరి రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు నిత్య ఎల్లరాజు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి అమరేందర్ తెలిపారు. ఈ విగ్రహ మహోత్సవానికి ఆదివారం వారు జర్నలిస్టు కేపీని మాజీ ఎంపీటీసీ మల్లేష్ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ప్రముఖుల ఆధ్వర్యంలో ఏర్పాటు అవుతున్న ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, నేతలు, మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఈ సందర్భంగా కోరారు.

# కేడీసీ అలుమ్ని సర్వసభ్య సమావేశం మాజీ ఎంపీ ప్రొఫెసర్ ఏ సీతారాం నాయక్




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి22(లోకల్ గైడ్ న్యూస్):ఆదివారం రోజున కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్) హనుమకొండ కళాశాల సెమినార్ హాల్లో అలుమ్నిసర్వసభ్య సమావేశం జరిగిందని తెలిపారు .అలుమ్నిఅసోసియేషన్ అధ్యక్షులు డా. ఎన్ వి ఎన్ చారి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కళాశాల లో గదులు, లాబరేటరీస్ కొరత ఉందని తెలిపారు. అందువల్లనే కళాశాల షిఫ్ట్ సిస్టంలో నడుస్తున్నదని తెలియజేశారు. అలుమ్ని అసోసియేషన్ ద్వారా 20 గదులు, లైబ్రరీ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. దీనిపై స్పందించిన మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ పూర్వ విద్యార్థిగా మాట్లాడుతూ ప్రిన్సిపల్ చొరవ తీసుకొని తరగతి గదులకు మరియు లైబ్రరీ హాలుకు ప్లాన్ ఇస్తే కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచి తాను బడ్జెట్ సాంక్షన్ చేయిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలుమ్నిఅసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలలో కళాశాలలో మౌలిక వసతులు కల్పించడంలో అలుమ్ని అసోసియేషన్ నిర్వహిస్తున్న పాత్రను వివరించారు. అలుమ్నిఅసోసియేషన్ కోశాధికారి డా. సురభి వినోదర్ రావు మాట్లాడుతూ చందాల ద్వారా ఏర్పడిన నిర్మాణాలను వాటికైన ఖర్చులను సభలో ప్రవేశపెట్టాడు. ఈ సమావేశంలో కళాశాల పూర్వ విద్యార్థి డా. ఎం రవీందర్, రిజిస్ట్రార్, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ రూ.10,000 బిఎస్సి బ్యాచ్ తరపున సొసైటీకి విరాళంగా ప్రకటించి వెంటనే అందించారు. సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి ఇతోధికంగా సహాయపడతామని తెలిపినారు. రిటైర్డ్ ప్రొఫెసర్ కె. రాజిరెడ్డి, డా. కొమురయ్య కళాశాల అభివృద్ధికి తోచిన విధంగా సహాయపడతానని తెలిపినారు. సహకోశాధికారి డాక్టర్ డి.సమ్మయ్య కాలేజీ రిప్రజెంటేటివ్ గా తన పాత్రను వివరిస్తూ వందన సమర్పణ చేశారు. పూర్వ విద్యార్థులు యస్. శ్రీనివాస్, వేణుగోపాల్, రాజేశ్వర్ కుమార్, శేషు, డా.రాజేందర్, వెంకటేశ్వర్లు, రావుల గోపాల్ ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తగిన ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో స్థానిక, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు, ప్రెసిడెంట్ డా. ఎన్ వి ఎన్ చారి జనరల్ సెక్రటరీ డా. కే. సోమిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట్టలో రైతు ఉత్సవాలు ఘన విజయం రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబాటు స్పష్టత



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి22:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నిర్వహించిన "రైతు ఉత్సవాలు" కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధిపై తన నిబద్ధతను మరోసారి చాటింది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా టీజీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించడం ముఖ్య ఆకర్షణగా నిలిచింది. ఈ ఫ్యాక్టరీ ప్రారంభంతో రైతులకు ఆయిల్ పామ్ సాగులో ప్రోత్సాహం లభించడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. అదనంగా, రైతు భరోసా నిధుల విడుదల ద్వారా రైతుల ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఇంకా, రిఫైనరీ ప్రాజెక్ట్‌తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం రాష్ట్ర అభివృద్ధిలో కీలక ఘట్టంగా నిలిచింది. ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతమై, స్థానికంగా ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం రైతులకు భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో స్థిరత్వాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. రైతు సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి గారి అంకితభావం అభినందనీయమని తెలిపారు.రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే ఈ కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగానికి మేలు చేసే ఈ కార్యక్రమాలు మరింత విస్తరించి ప్రతి రైతు కుటుంబానికి చేరాలని ఆయన ఆకాంక్షించారు.చివరిగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ సీనియర్ నేతలను ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





( లోకల్ గైడ్ షాద్ నగర్)తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్ గా నియమితులైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కన్వీనర్లు గా నియమితులైన డాక్టర్ జూలూరు ధనలక్ష్మి డాక్టర్ కేతూరి వెంకటేష్ ఈరోజు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ,మాజీ ఎంపీ హనుమంత్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. రేపు గాంధీభవన్ లో జరగనున్న తమ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని వారు ఆహ్వానించారు.

# పద్మశాలీలు విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలి

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవం రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు శ్రీ దుస్సా సత్యనారాయణ అధ్యక్షతన ఐఎంఏ హాల్ నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు . పద్మశాలి అంత ఐక్యంగా ఉండి విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు . జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి కొండల్ రావు లు పద్మశాలి సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు . ఈ కార్యక్రమంలో ఐ క్యాంపు , హెల్త్ క్యాంపు , మ్యాజిక్ షో మరియు రిటైర్డ్ ఉద్యోగులు & సింగర్ శ్రీలక్ష్మి చక్కని పాటలు పాడారు . అష్టలక్ష్మి కార్యక్రమం ద్వారా 8 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ప్రధానోత్సవం చేశారు . ఇటీవలే రిటైర్డ్ అయినా ఉద్యోగుల్ని సన్మానించడం జరిగినది . నిరుపేద పద్మశాలి కుటుంబంలో చనిపోయిన ఏనుగుల రాంబాయమ్మ కుటుంబానికి 8000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శీను , యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు సంపత్ , వీరభద్రం , మహిళా అధ్యక్షురాలు గడ్డం సునీత , వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి , కందుల రమాదేవి , రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు కందుల సత్యనారాయణ , నాగేశ్వరరావు , అప్పారావు , పారుపల్లి సత్యనారాయణ , దేవరశెట్టి సత్యనారాయణ , ముసునూరు రామారావు , వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు .



# దోమకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఇట్టి సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ....

తెలంగాణలోకల్ గైడ్ :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు దాటినా రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్క అభివృద్ధి పని జరగలేదని అన్నారు.ప్రభుత్వం ఏర్పటైనా నాటి నుండి గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పైన విమర్శలు చేయడానికే ఈ ముఖ్యమంత్రి గారికి పనిగా మారిపోయిందని,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేశారో రాష్ట్ర ప్రజలందరికి తెలుసని అన్నారు.ముఖ్యమంత్రి గారు గత ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించడం చేతగాక ముఖ్యమంత్రినని మర్చిపోయి నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడో సారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని....అప్పుడు అధికార దాహంతో ఇచ్చిన హామీలలో ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలు ఏ ఒక్కటి కూడా బడ్జెట్లో లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుంచాల శేఖర్,మాజీ సింగిల్ విండో చైర్మెన్ కొడిప్యాక తిరుపతి గౌడ్,సంగమేశ్వర్ గ్రామ సర్పంచ్ లోయపల్లి శ్రీనివాస్ రావు,ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్ రెడ్డి,పార్టీ మండల యూత్ అధ్యక్షులు పాలకుర్తి శేఖర్.....నాయకులు కానుగంటి నాగరాజు,కడారి రమేష్,మురళి,బుర్రి రవి,బీసు సతీష్,ఆశంశెట్టి పోశయ్య, మన్నె సాయిరెడ్డి,నేతుల శ్రీనివాస్ యాదవ్,బొమ్మెర గంగాధర్,కొండ శ్రీనివాస్,చెన్నుగారి నర్సింలు,కుందెన వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం సీనియర్ పాతికేయులు

బరిగెల వెంకటయ్య ,మేడిపల్లి బాల్ రెడ్డి



మిడ్జిల్ మార్చి 22( లోకల్ గైడ్ ):జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని సీనియర్ పాతికేయులు బరిగెల వెంకటయ్య , మేడిపల్లి బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మిడ్జిల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరుల సమస్యలు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డ్స్ , మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణం, ఆర్థిక ఇబ్బందుల్లో, ఆపద సమయంలో ఉన్నప్పుడు జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసుకుంటే తోటి మిత్రులను ఆదుకోవచ్చని అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో విలేకరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల బేస్మెంట్, పిల్లర్లు నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వారికి ఇల్లు వచ్చేలా ప్రభుత్వం రెండో విడతలో చర్యలు తీసుకుంటుందని అన్నారు. తదితర అంశాలపై చర్చించారు. ప్రతి ఒక్కరూ పోస్ట్ ఆఫీస్ లేదా సంబంధిత బ్యాంకులో ప్రమాద బీమా చేయించుకుంటే మంచిదని సూచించారు. మండల విలేకరులు వాస్తవాలను తెలుసుకొని వార్తలు రాయాలని సూచించారు. సోషల్ మీడియాలలో విలేకరులు చాటింగ్ చేయడం మంచిది కాదన్నారు. త్వరలో మండల ప్రెస్ క్లబ్ తరపునుండి ఎమ్మెల్యే గారిని కలిసి సమస్యలను తెలియజేద్దామని నిర్ణయించారు. సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# పన్నులు చెల్లించండి వనపర్తి పట్టణాభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ చైర్మన్ మాధవి



వనపర్తి మార్చి 22 (లోకల్ గైడ్) వనపర్తి పట్టణ పరిధిలోని 33 వార్డులలో గల పట్టణ వాసులందరికీ ముఖ్య విన్నపం1. ఇంటి పన్నులు 2. నల్లా బిల్లులు 3. వ్యాపార సముదాయాల లైసెన్సులకు సంబంధించిన టాక్స్..వీటికి సంబంధించి పెండింగ్లో ఉన్న పన్నులను సకాలంలో చెల్లించాలని సూచనరాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలలో వనపర్తి మునిసిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పట్టణ ప్రజల సహకారం ఎంతో అవసరం.కావున పన్నులు చెల్లించని ప్రతి ఒక్కరు వెంటనే పన్నులు చెల్లించాలని కోరారు.

## నేటి నుంచి 30 వరకు ఈశ్వర వీరప్పయ్య స్వామి వారి 97వ సప్తహ బ్రహ్మోత్సవాలు..

అన్ని ఏర్పాట్లు పూర్తి..



దేవరకద్ర : దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో నేటి నుంచి 30 వరకు ఈశ్వర వీరప్పయ్య స్వామి వారి 97వ సప్తాహ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఈవో కోమల్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్తు దీపాలతో అలంకరణ చేస్తున్నారు. 23 నుంచి 30 వరకు ఏడు రోజులపాటు ఆలయ ప్రాంగణంలో అఖండ భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. 28న స్వామివారి ప్రబో త్సము, 29న స్వామివారి రథోత్సవం, 30న స్వామివారి ఊరేగింపు తదుపరి అమృత స్నానం నిర్వహించడం జరుగుతుందని అలాగే ఆరాధన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. వీర గురు భజన మండలి, విశ్వబ్రాహ్మణ భజన మండలి, వెంకటయ్య పల్లి భజన మండలి, గద్దె గూడెం భజన మండలి, బృందము ప్రతిరోజు ఆలయ ప్రాంగణం వద్ద భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వచ్చే భక్తులకు అన్ని ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని వారు చెప్పారు. అలాగే ఆలయ ప్రాంగణం వద్ద స్వరలహరి అకాడమీ వారి ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.



## దళితుల సంక్షేమ పథకాల నిర్లక్ష్యంపై ప్రభుత్వం నోరు విప్పాలి...

మల్లెపోగు శ్రీనివాస్. దొబ్బలి ఆంజనేయులు..

దేవరకద్ర వ: దళితుల సంక్షేమ పథకాల నిర్లక్ష్యంపై ప్రభుత్వం వెంటనే నోరు వి ప్పాలని దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు మల్లె పోగు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి ఆంజనేయులు, కోరారు. ఆదివారం దేవర కద్ర మున్సిపాలిటీ పరిధిలో ని అంబేద్కర్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి ఆంజనేయులు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్, ముఖ్య అతిథులు గా హాజరై ఈ నెల 30న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర జరిగే మాదిగల నిరాహార దీక్ష కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము.తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ప్రధాన పాత్ర పోషించిన దళితులకు రావలసిన సంక్షేమ పథకాలు మాత్రం అందని ద్రాక్ష లాగే మిగిలాయి. ఈ రాష్ట్ర మంత్రివర్గంలో ప్రధాన శాఖల్లో పదవులు అనుభవిస్తున్న దళిత మంత్రులు దళితులకు రావాల్సిన వాటా గురించి నోరు మెదపడం లేదు మాదిగలకు మాకు ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని ప్రతి సందర్భంలో వేదికల పైన మాదిగల పట్ల అపారమైన ప్రేమను గౌరవాన్ని వలకపోస్తున్న ఈ రాష్ట్ర పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి నేటి వరకు మా దళిత వర్గాలకు ఏ రకమైన సంక్షేమ పథకాలను కేటాయించి వారి యొక్క ఆర్థిక అభివృద్ధి జీవన స్థితిగతులు మెరుగుపరుచుటకు మాదిగలకు ఎమ్ చేశారో రాష్ట్ర ముఖ్యమంత్రి మాకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఎస్సీ కార్పొరేషన్ శాఖను నిర్వీర్యం చేస్తూ దానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ కొత్తగా రెడ్డి సంక్షేమ సంఘాలు బ్రాహ్మణ సంక్షేమ సంఘాలను ఏర్పాటు చేయిస్తూ వాటికి భవన నిర్మాణాలకు స్థలం కేటాయిస్తూ ప్రత్యేకమైన నిధులను సమకూరుస్తూ వాటిని కాపాడుకునే దగ్గర ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి,ఉన్నారు.అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా కులాల ప్రతిపాదికన ఈ రాష్టంలో పదవులు అనుభవిస్తున్న దళిత మంత్రులు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఎస్సీ కార్పొరేషన్ శాఖకు 15 వేల కోట్ల రుణాలను మంజూరు చేయించి రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు రుణాలను బ్యాంకు షూరిటీ లేకుండా ఇప్పించాలని దళిత మంత్రులను డిమాండ్ చేస్తున్నాం అని వారు తెలిపారు. లేనిపక్షంలో ఈనెల 30వ తారీఖున ఇందిరాపార్క్ వద్ద వేలాది మందితో నిర్వహించే నిరాహార దీక్ష ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దళిత మంత్రులకు కూడ కనువిప్పు కలిగేలా చేసి సంక్షేమ పథకాలు సాధించుకొనుట కొరకు ఎమ్మార్పీఎస్ పక్షాన ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దేవరకద్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుకె.రాజు జిల్లా నాయకులు, మెకానిక్ ఆంజనేయులు, జగన్, పెంటన్న, చంద్ర శేఖర్,బుడ్డన్న, యాదయ్య, రవి, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.



## ఆది హనుమంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే..

దేవరకద్ర : దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆది హనుమంత్ రెడ్డి మాతృమూర్తి అయిన లలితమ్మ శనివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదివారం ఆది హనుమంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.భౌతిక కాయనికి పూలమాలేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఆటో..ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికీ గాయాలు

శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన సూత్రపు అనిల్ (27) తన తల్లి సూత్రపు స్వరూప (55)తో కలిసి ముత్తారం నుంచి అంబాల్‌పూర్ వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. అంబాల్‌పూర్ కొత్త బ్రిడ్జి వద్ద కరీంనగర్ నుంచి హుజురాబాద్ వైపు వెళ్తున్న గూడ్స్ ఆటో (పండ్ల బండి) వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో అనిల్ ఎడమ కాలు విరగగా, అతని తల్లి స్వరూపకు స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరూ రోడ్డుపై పడిపోవడంతో స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటీ గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ ఎం. గోపికృష్ణ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ఎస్సైని సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు



: మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారము మర్యాదపూర్వకంగా ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లెపో గు శ్రీనివాసులు స్థానిక ఎస్సై నాగన్న కు శాలువతో ఘనంగా సన్మానం చేశారు. శాంతి భద్రతలకు తాము అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. సన్మానం చేసిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కే రాజు, పెద్ద రాజమూర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదార్ పార్టీ మంచిర్యాల కార్పొరేషన్ 28వ డివిజన్ అధ్యక్షుడిగా పెట్టెం సురేష్.



/అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ (ఆదార్ పార్టీ) తరఫున మంచిర్యాల కార్పొరేషన్ 28వ డివిజన్‌కు అధ్యక్షుడిని నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మధు నెందుగూరి ఆధ్వర్యంలో, పెట్టం సురేష్‌ను బిసి (పెతిక) సామాజిక వర్గం 28వ డివిజన్ అధ్యక్షుడిగా నియమించినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నియామకం మార్చి 22, 2026 నుండి అమల్లోకి వచ్చినట్లు వారు తెలిపారు. పార్టీ బలోపేతానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సురేష్ కృషి చేస్తారని, నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ ఆశయాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు డివిజన్ వ్యాప్తంగా చురుకుగా పనిచేయాలని ఆయన సూచించారు. బాధ్యతలు తక్షణమే స్వీకరించి, పార్టీ కార్యకలాపాలపై, రాష్ట్ర కార్యాలయానికి సమాచారం అందించాలని జిల్లా అధ్యక్షులు కోరారు. ఈ సందర్భంగా ఆధార్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మహనీయులు సాక్షి గా పేరుకపోయిన చెత్త



గద్వాల చరిత్రను మరోతరానికి తెలుపడానికి గద్వాల సంస్థానాదీశయులు, పోరాట యోధులు, కవులు, కళాకారులు, మహనీయులను గుర్తు తెచ్చేందుకు ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న ప్రహారిగోడపై వారి చిత్రాలను చిత్రీకరించారు. కాని ప్రహారి గోడ ముండ్ల పొదలు , చెత్త పేరుకపోవడంతో మీదున్న మహనీయులు చిత్రాలు కనపడకుండా పోయాయి. చెత్తను కాని ముండ్ల పొదలను తొలగించేందుకు ఆసుపత్రి అధికారులు, మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గద్వాల పట్టణ అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశాభావంవ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపాలిటీ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడపై ఉన్న మహనీయుల చిత్రాలకు అడ్డంగా ఉన్నటువంటి చెత్త చెదారం ముళ్లపోదలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

## వాసవి మాత పారాయణం మహోత్సవానికి బయలుదేరిన ఆర్యవైశ్య సంఘం మహిళలు..



తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ కల్వ సుజాత ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో 25 వేల మంది గొంతు కలతో జరిగే వాసవి మాత పారాయణ మహోత్సవం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమానికి దేవరకద్ర మండల కేంద్రం నుంచి ఆర్యవైశ్య సంఘం మహిళలు హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ కు వెళ్లిన వారిలో కన్నయ్య శెట్టి దంపతులు, రఘు దంపతులు, మరియు ఆర్యవైశ్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి

):ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాల విధానాలను తిప్పికొట్టాలని తెలంగాణ రైతు



సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి పిలుపునిచ్చారు.శంకరపట్నం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజిరెడ్డి మాట్లాడుతూ, బీజేపీ మరియు కాంగ్రెస్ రెండు ఒకటేనని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు.అలాగే, రైతులకు సంబంధించిన యూరియా యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శంకరపట్నం మండల రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడు: పొద్దుటూరి భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి: కన్నెబోయిన తిరుపతి యాదవ్,ఉపాధ్యక్షులు:పారిపెల్లి లింగారెడ్డి,సహాయ కార్యదర్శి: పిట్టల తిరుపతి,కోశాధికారి: ఎన్నుకున్నారు నెదునూరి దేవేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు: కత్తిర మల్ల నరేష్, నల్ల యుగంధర్ రెడ్డి, గోపు వీరమల్లు లను ఎన్నుకున్నారు.

## ఈనెల 26న పశువుల సంత వేలం పాటలు..

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 26న 2026- 27 సంవత్సరానికి గాను పశువుల సంత తైబజార్ గొర్రెలు మేకల సంత కోళ్ల సంతవేలంపాటలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ నరేష్ బాబు, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు ఎస్బిఐ బ్యాంకు లో మున్సిపల్ కమిషనర్ దేవరకద్ర పేరిట డిడి తీసి ఈనెల 25న సాయంత్రం 5 గంటల లోపు కార్యాల య నికి అందజేయాలని వారు కోరారు.వేలం పాటలో కూడా డీడి కట్టిన వారు మాత్రమే పాల్గొనాలని వారు కోరారు.

## రక్తస్రావంతో బాధపడుతున్న గర్భిణీకి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్..

రక్తదానం ప్రాణధానముఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు..

మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి సాటి గర్భిణీ స్త్రీకి ఊపిరి పోసిన ఫౌండేషన్ మెంబెర్ శ్రావణి..



:ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాటి గర్భిణీకి రక్తదానం చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు ఆదివారం తెలిపారు. దేవరకద్ర నియోజక వర్గం జనంపేట గ్రామానికి చెందిన శ్రీలత డెలివరీ ఆపరేషన్ కోసం పాలమూరు జిల్లా ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా డాక్టర్స్ నిర్ధారణ చేసి అధిక రక్తస్రావం వల్ల వెంటనే ఓ పాజిటివ్ బ్లడ్ కావాలని కుటుంబ సభ్యులకు తెలపడంతో పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకు లో బ్లడ్ లేకపోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధుని సంప్రదించగా వెంటనే స్పందించి డోనార్స్ వైష్ణవి తో మాట్లాడి రక్తదానం చేపించి కుటుంబ సభ్యులకు అండగా నిలబడ్డారు.కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి అభినందనలు తెలిపారు.ఆరోగ్యవంతమైన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, రక్తదాత వైష్ణవి,ఫౌండేషన్ మెంబెర్స్ ఆంజనేయులు, శివ, నరేష్, వెంకటేష్,శశాంక్, రఘు, ల్యాబ్ టెక్నిసియన్స్ అశోక్ పాల్గొన్నారు.

## చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో ఈరోజు నుండి ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డు పనులు ప్రారంభం...



తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో లక్ష్మీపల్లి గ్రామంలో అభివృద్ధి పనులులక్ష్మీపల్లి గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను ఆదివారంరోజు మన గ్రామ మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ నాయకత్వంలోవారీ మాతృమూర్తి లక్ష్మీపల్లి గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ వారి ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ గోవుల మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీసీ రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు,మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో మన గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ వారి నాయకత్వంలో లక్ష్మీపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సిసి రోడ్డు పనుల కాంట్రాక్టర్లు, పలుస.రవీందర్ గౌడ్, ఇటిక్యాల భాస్కర్ యాదవ్, పాటి మీని శ్రీశైలం యాదవ్, ఇటిక్యాల శేఖర్ యాదవ్, మధుగం మహేష్ యాదవ్, ట్రాక్టర్ సాములు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం




)మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు సమావేశంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బాసు హనుమంతు నాయుడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ అంకెల గారడీ తప్పా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని బాసు హనుమంతు నాయుడు విమర్శించారు..దళితులు,బీసీలు,ఎస్సీ, ఎస్టీలు,మైనారిటీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదు అని అన్నారు.బడుగు బలహీన వర్గాల హక్కులను కాల రాసిన బడ్జెట్ ఇది..ఒకవైపు 42% రాజకీయ రిజర్వేషన్ల విషయంలో మోసం చేశారు.మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను తీవ్రంగా మోసం చేశారు అని మండిపడ్డారు.బడ్జెట్లో బీసీలకు కేవలం ₹12,511 కోట్లు మాత్రమే కేటాయించడం త్రివ ద్రోహం,ప్రతి సంవత్సరం ₹20 వేల కోట్లు ఇస్తామని చెప్పి,మూడు బడ్జెట్ లో కలిపి కేవలం ₹53,116 కోట్లు మాత్రమే కేటాయించారు అని,బీసీలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారు అని,తక్షణమే బీసీలకు ₹50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ అంతా పచ్చి అబద్దాల పుట్ట అన్నారు. ఉమ్మడి పాలమూరుతో పాటు గద్వాల నియోజకవర్గానికి బడ్జెట్ తీవ్ర నిరాశ మిగిల్చిందన్నారు.రూ.3.24లక్షల కోట్ల భారీ బడ్జెట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్పా క్షేత్రస్థాయిలో రైతులు,పేదలకు పైసా ప్రయోజనం లేదని,బడ్జెట్ మొత్తం ముఖ్యమంత్రి ప్రయోజనాల కోసమే అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లాకు ఉపయోగపడే నెట్టెంపాడు,బీమా, జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనులకు, కాల్వల ఆధునీకరణకు బడ్జెట్లో పైసా కేటాయించలేదన్నారు.పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్నా జిల్లా ప్రాజెక్టులపై వివక్ష చూపించారని ఆరోపించారు.సాగునీటి రంగానికి ఇచ్చిన రూ.22,615 కోట్లు కేవలం పాత బకాయిలకే సరిపోతాయన్నారు.కొత్త ఆయకట్టుకు నీరు అందించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదన్నారు.ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని ఓట్లు వేయించుకొని ఇప్పుడు బడ్జెట్లో కేవలం రూ.18వేలకోట్లు కేటాయించడం రైతులను దగా చేయడమే అన్నారు. ఈ నిధులు రాష్ట్రంలోని రైతులందరికీ పెట్టుబడి సహాయం అందించడానికి ఏ మూలకు సరిపోవని అన్నారు.ఈ బడ్జెట్ రైతాంగాన్ని నట్టేట ముంచిందన్నారు.మిగిలిపోయి నా రూ.13వేల కోట్ల నిధుల గురించి బడ్జెట్లో స్పష్టత లేకపోవడం దారుణమైన విషయమన్నారు.తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం రెండో విడుత నిధుల గురించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విశ్వసనీయత, విజన్ లేదన్నారు.బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెడితే,కాంగ్రెస్ పాలనలో తెలంగాణను తిరోగమనంలోకి నెట్టేశారు అని మండిపడ్డారు..ప్రభుత్వం కేవలం కాగితపు లెక్కలతో కాలక్షేపం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,సూర్య గౌడ్, పటేల్ జనార్దన్ రెడ్డి,కౌన్సిలర్లు, చంటన్న,గువ్వల గోపాల్,జగదీష్,చిత్తారి కిరణ్,భాస్కర్,రాము,నరసింహులు,కోడిగుడ్ల అప్సర్,రాజు,రఘు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫైబర్, ప్రోటీన్‌లతో కూడిన సమతుల్య ఆహారంతోనే వ్యాధులకు దూరం

న్యూట్రిషనిస్టు కుసుమ కుమారి



మల్కాజిగిరి, మార్చి 22, లోకల్ గైడ్: శరీరానికి అవసరమైన ఫైబర్, ప్రోటీన్‌లతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారానే అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని ప్రముఖ సీనియర్ న్యూట్రిషనిస్టు కుసుమకుమారి అన్నారు. ఆదివారం నేరేడ్మెట్ ఓల్డ్ పీఎస్ చౌరస్తాలోని అశ్విన్ దయాగ్నొస్టిక్ సెంటర్‌లో నిర్వహించిన హెల్త్ అవేర్నెస్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు పెరగడం, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల స్థూలకాయం, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయని తెలిపారు. అశ్విన్ దయాగ్నొస్టిక్ సెంటర్‌కు వచ్చే రోగులకు స్థూలకాయం నివారణ, సరైన ఆహార నియమాలు, జీవనశైలి మార్పులు వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆరోగ్యంగా ఉండేందుకు అనుసరించాల్సిన ఆహార విధానాలు, రోజువారీ వ్యాయామం ప్రాముఖ్యతను దయాగ్రామ్‌ల సహాయంతో ఆమె సులభంగా వివరించారు. అనంతరం సీనియర్ నాయకుడు నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ తాను అనుసరిస్తున్న న్యూట్రిషన్ డైట్ గురించి వివరించారు. శరీరంలోని ప్రతి అవయవం ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహార అలవాట్లు ఎంత ముఖ్యమో, ఏ ఆహారం ఏ అవయవానికి ఎంత మేలు చేస్తుందో ఆయన తెలియజేశారు.ప్రతి నెల మొదటి ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు అశ్విన్ డైగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు గిరి గడ్డమీది తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఆహార నియమాలు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని సూచించారు.

# ఎల్బీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి22(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ ఎల్బీ కళాశాలలో 1976-1979 కామర్స్ బ్యాచ్లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 47 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా అందరిని కలవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఈ 47 సంవత్సరాలలో చేసిన పనులను చేస్తున్న వృత్తులను కుటుంబాల వివరాలను పంచుకున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో పి ఎన్ మూర్తి, సదానందం, గోపీచంద్, ప్రభాకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దౌర్జన్యంగా దాడి చేసిన అచ్చంపల్లి అగ్రకులస్తులు

కళ్యాణదుర్గం :కంబదూరు మండలం లోని అచ్చంపల్లి గ్రామానికి చెందిన హరిజన ముత్యాలన్న పై గత రాత్రి సమయంలో, అదే గ్రామ వాసి అయిన బెల్ట్ షాప్ నిర్వాహకులు రాధమ్మ అనే మహిళ , మరో ఇద్దరి తో కలసి ,కులం పేరుతో దూషించి ,దాడి పాల్పడిన నేపథ్యంలో, ప్రజా సంఘ నాయకులు ములకనూరు దాబా రమేష్ ఆదివారం ఖండిస్తూ మాట్లాడారు.దిన కూలీగా పనిచేసి ,రోజు వారీ కూలి డబ్బు తో, శనివారం సాయంత్రం అలసట తీర్చుకోవడాని కోసం ఆ గ్రామం లో ఉన్న రాధమ్మ అనే బెల్ట్ షాప్ వద్దకు వెళ్ళి , మందు అడగగా, మీ మాదిగలకు మందు ఇచ్చి, గ్లాస్ కడగాలా అంటూ కులం పేరుతో ఆమె దూషించి అవమానపరిచిందని ఆయన ఆరోపించారు.అంతేగాకుండా ఆ గ్రామ వాసులైన మరో ఇద్దరి తో కలసి మొహం పై దాడి చేసి తీవ్ర రక్తస్రావం అయ్యేవిధంగా గాయపరిచేనట్లు బాధితుడు తెలిపారని ఆయన అన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు జరగడం నిత్యకృత్యమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దళితులపై దాడులు జరిగినప్పుడు, వారి పక్షాన ప్రజాసంఘాల నాయకులు గా నిలబడి ప్రశ్నిస్తే, ఆ నాయకులపై కూడా దాడులు జరగడం బాధాకరంగా ఉందని అన్నారు.దళితుల రక్షణ కోసం ఎన్ని చట్టాలు ఉన్నా, ప్రతి రోజు, ఏదొక ప్రాంతంలో దాడులు,హత్యలు, అవమానాలు జరుగుతున్నా, మొక్కుబడి చర్యలు తప్ప శిక్షించిన దాఖలాలు లేనే లేవన్నారు..దళితుడు అయిన ముత్యాలన్న పై దాడికి పాల్పడిన వారందరిపై ఎస్సీ, ఎస్టీ ఏ.సి.టీ ప్రకారం కేసు నమోదు చేసి ,చర్యలు చేపట్టాలని ఆయన దళిత నాయకులతో కలసి డిమాండ్ చేశారు.. అంతకు ముందు ఆయన కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రి లో చికిత్స పొందుతున్న ముత్యాలన్న ను పరామర్శించి, ఘటన కు చెందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒంటారెడ్డి పల్లి నాగరాజు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు..

# అంతర్జాతీయ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి: ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, త్వరలో జరగబోయే ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన యువ అథ్లెట్ లియు. రంజిత్ కుమారును నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రంజిత్ కుమార్‌ను ఆమె శాలువాతో సత్కరించి, ఆయన సాధించిన పతకాలను పరిశీలించి అభినందనలు తెలిపారు.నెల్లిమర్ల స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న టీచర్స్ కాలనీకి చెందిన రంజిత్ కుమార్, రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ యు. సన్యాసిరాజు గరికవలస హెచ్.ఎం.యు.శ్రీదేవి దంపతుల కుమారుడు. మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ పోటీల్లో రంజిత్ కుమార్ కనబరిచిన ప్రతిభ అమోఘమని ఎమ్మెల్యే గారు కొనియాడారు.

**ఆయన సాధించిన పతకాల వివరాలు:**

100 మీటర్ల పరుగు: బంగారు పతకం 200 మీటర్ల పరుగు: బంగారు పతకం400 మీటర్ల పరుగు: రజత పతకం 4×100 మీటర్ల పురుషుల రిలే: రజత పతకం4×100 మీటర్ల మిక్స్‌డ్ రిలే: కాంస్య పతకం ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ, వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉంటూనే క్రీడల పట్ల మక్కువతో రంజిత్ సాగిస్తున్న ఈ ప్రయాణం ఎంతో మంది యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. "త్వరలో జరగబోయే ఆసియా ఛాంపియన్‌షిప్‌లో రంజిత్ మరిన్ని పతకాలు సాధించి, అంతర్జాతీయ వేదికపై భారత జాతీయ జెండాను

# ఆర్కలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు విస్తృత ఇంటింటి ప్రచారం కర్రోతు బంగార్రాజు

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఆర్కలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈరోజు విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో కర్రోతు బంగార్రాజు, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా బంగార్రాజు గత మూడు రోజులుగా నక్కపల్లి మండలంలో పరిశీలకుడిగా ఉంటూ కార్యక్రమం విజయవంతం కావడానికి నిరంతరం శ్రమిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని స్టీల్ ప్లాంట్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరంగా తెలియజేస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్ట్ ద్వారా ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అలాగే పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ప్రాంతంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందే అవకాశాలు కూడా ఉన్నాయని వివరించారు.ప్రజలు ఈ ప్రచార కార్యక్రమానికి మంచి స్పందన చూపిస్తూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సమస్యలను వినడం ద్వారా ప్రజలతో మరింత అనుబంధాన్ని పెంపొందించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు, ఎంపిటిసి మధు కుంచె, టీడీపీ నాయకులు అప్పలరాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు బూడిదవీధిన పడిన నిరుపేద కుటుంబం.

:అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం సింగవరం గ్రామానికి చెందిన పాము రాజు కుటుంబం దురదృష్టకర ఘటనకు గురైంది. శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వారి ఇల్లు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది.మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంటిలో ఉన్న సామాన్లు, దుస్తులు అన్నీ కాలి బూడిదయ్యాయి. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం తప్పింది. అయితే ఈ ఘటనతో ఆ కుటుంబం పూర్తిగా నిరాశ్రయులైంది.పాము రాజు కుటుంబం చాలా కాలంగా కష్టపడి, రూపాయి రూపాయి దాచుకుని ఒక చిన్న ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తూ పిల్లలను

# అగాపే ఆశ్రమంలో ఫౌండర్ కుమారుడు పుట్టినరోజు.

యాడికి మండలము, మార్చి 22: కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్, భార్య ఏమిమా కుమార్తె క్యాథలిన్, కుమారుడు కెనిత్ 10వ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆపే ఆశ్రమంలో వృద్ధులకు, నిరాశ్రయులకు, మరియు అగాపే ప్రార్థన మందిరంలోని సంఘస్తులకు, విశ్వాసులకు ఇంకా బయట అనేకమందికి మంచి విందు ఏర్పాటు చేసి, అందరికీ కూడా సమృద్ధిగా భోజనాలు వడ్డించారు. ముఖ్య అతిథిగా సీఐ శ్రీనివాసులు, స్టాంపుల రజాక్ హాజరయ్యారు. వచ్చినవారు, ఆశ్రమంలోని .పెద్దలందరూ కూడా వారి కుమారునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వచ్చిన ప్రతి ఒక్కరు కూడా కుమారుని ఆశీర్వదించారు.సగర్వంగా ఎగురవేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆమె ఆకాంక్షించారు. దేశ గౌరవాన్ని పెంచే ఇటువంటి క్రీడాకారులకు తమ ప్రభుత్వం మరియు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రంజిత్ కుమార్ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

# పలు శుభ కార్యక్రమాలకు హాజరైన స్టేట్ ఎగ్జికటివ్ కౌన్సిల్ మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు

:యాడికి మండల కేంద్రంలోని లాలెప్ప కాలనీ నందు గల లక్షుంపల్లి కోటి వెంకటరాముడు యాడికి గ్రామ దేవత శ్రీ పెద్దమ్మ తల్లికి మరియు లక్షుంపల్లి గ్రామ దేవత చౌడమ్మ తల్లికి నిర్వహించిన దేవర కార్యక్రమానికి అలాగే గుడిపాడు గ్రామంలో దస్తగిరి నిర్వహించిన దేవర కార్యక్రమానికి హాజరైన బొంబాయి రమేష్ నాయుడు నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు చౌడమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..మరియు తిరునాంపల్లి గ్రామంలో కాకర్ల బలిరెడ్డి నిర్వహించిన దేవర కార్యకమానికి హాజరైన ఎస్ ఈ సి.మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ మరియు వార్డ్ సభ్యులు గజ్జి బాల పెద్దయ్య, వైసీపీ నాయకులు దండు రాముడు, వెంకటరామిరెడ్డి,శంకర, వాసు, గుర్రాల కంభగిరి, శివయ్య, రాముడు, నాగప్రసాద్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింద

# అను ఫుడ్స్ హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్య్ గద్దె రామ్మోహన్ రావు

విజయవాడ,గురునానక్ కాలనీ, టవర్ లైన్ రోడ్ దగ్గర అను ఫుడ్స్ హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్య్ గద్దె రామ్మోహన్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు,నిర్వాహకులు లక్ష్మీ మాట్లాడుతూ చిన్నప్పుడు అమ్మమ్మ,, నాయనమ్మ చేతి వంటలు ఎంత రుచిగా ఉంటాయో ఇక్కడ కూడా అలాగే ఉన్నాయన్నారు.హైదరాబాద్ వెళ్ళేటప్పుడు 7 హోటల్ ఎలా ఉందో ఈ అను ఫుడ్స్ హోటల్ కూడా అలాగే ఉందని,వంట గదిలో అన్నిటిని చూడటం జరిగిందని, ఇక్కడ ఉన్నటువంటి పుల్లట్టు ను రుచి చూశాను చాలా బాగున్నాయన్నారు.గత 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారాలు ఎక్కడా లేవని, వైసీపీ ప్రభుత్వం మారిన తరువాత విజయవాడలో అన్ని బిజినెస్ లు కళకళలాడుతున్నాయి.దీనికి ముఖ్య కారణం ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు.ప్రతి కుటుంబంలో ఒక ఇంటర్ప్రెనుర్ ఉండాలనేది చంద్రబాబు కల అన్నారు.మా హోటల్ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు కి ధన్యవాదాలు తెలుపుతున్నానని,పాత కాలమునాటి పుల్లట్లు, గారె లు తయారు చేయడం ద్వారా వల్లే నేను సక్సెస్ అయ్యానన్నారు. నేను ఈ హోటల్ ప్రారంభించడానికి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని, మా హోటల్ లో స్పెషల్ గా పుల్లట్లు నాటుకోడి, మటన్ పుల్లట్లు, చికెన్ పుల్లట్లు లభించునన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ,హోటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేటలో ఎర్రచందనం అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

నిందితుల అరెస్టు.

వై.ఎస్.ఆర్. కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో, కాజీపేట సీఐ వంశీధర్ మరియు ఎస్సై, సిబ్బందితో కలిసి కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ దాడుల్లో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 17 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.రవాణాకు ఉపయోగిస్తున్న మూడు వాహనాలను సీజ్ చేశారు. మీడియా సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ,..అడవుల నుండి విలువైన ఎర్రచందనాన్ని నరికి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. పట్టుబడ్డ నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన కాజీపేట సీఐ వంశీధర్ మరియు ఇతర పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# హెల్మెట్ ఉపయోగాల పై అవగాహన కల్పించిన ఎస్సై పవన్ కుమార్..

వాహనదారుడు హెల్మెట్ ధరించడం వల్ల తలకి మాత్రమే రక్షణ కాదని అది ఒక కుటుంబానికి రక్షణ అని పోలవరం పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ అన్నారు. ఆదివారం పోలవరం మండలం పట్టిసీమలో యువతకు, వాహనదారులకు ఎస్సై పవన్ కుమార్ హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించి శ్రీ విజయ గణపతి ఆలయం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులకు సూచించారు.హెల్మెట్ లేని వాహనదారులకు జరిమానా వేయకుండా, సామాజిక బాధ్యతగా వారిచే అప్పటికప్పుడే హెల్మెట్లు కొనుగోలు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉండటం ఆందోళన కరమని అన్నారు.వాహనదారులు అతివేగం మరియు నిర్లక్ష్యం వీడాలని హితవు పలికారు. మైనర్లకు వాహనాలు ఇస్తే, పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనాలు నడిపే సమయాలలో మొబైల్ ఫోన్ వాడకూడదని, నాణ్యమైన హెల్మెట్ ధరించడం మీ కుటుంబానికి మీరు ఇచ్చే భరోసా అని స్పష్టం చేశారు.

# బాయ్స్-1 పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

:కొయ్యూరు సీఏహెచ్ స్కూల్ బాయ్స్-1 పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాసరావు, మంప ఎస్.ఐ శ్రీనివాస్, పాఠశాల హెడ్‌మాస్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా 9వ,10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా గంజాయి సహా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం, కొనుగోలు, అమ్మకం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.అదేవిధంగా రోడ్డు భద్రతపై సూచనలు ఇస్తూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు.సైబర్ నేరాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదని హెచ్చరించారు. అనుమానాస్పద మెసేజ్‌లు లేదా కాల్స్ వచ్చినపుడు వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఇంకా కెరీర్ గైడెన్స్ అందిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని, లక్ష్యసాధనతో కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతి పై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఉన్నం కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి, ధైర్యం నింపిన సీఎం నారా చంద్రబాబు నాయుడు

**కళ్యాణదుర్గం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణం తెలుగుదేశం పార్టీకి మరియు కళ్యాణదుర్గం ప్రజలకు తీరని లోటు. వారి మరణవార్త విన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు భరోసానేడు ఉన్నం హనుమంతరాయ చౌదరి కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కుమారులు,ఉన్నం ఉదయ్ చౌదరి, ఉన్నం మారుతి చౌదరిభార్య మరియు కోడళ్లువారితో మాట్లాడిన సీఎం. "హనుమంతరాయ చౌదరి పార్టీ కోసం, ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయం. ఈ విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండండి, పార్టీ మీకు ఎప్పుడూ అండగా ఉంటుంది" అని వారికి మనోధైర్యాన్ని నింపారు.**

# ఎడ్ల పరుగు పోటీల్లో పాల్గొన్న జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు గ్రామంలో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గొల్లప్రోలు చేబ్రోలు మల్లవరం జనసేన పార్టీ నాయకులు సమక్షంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు నిర్వహించిన 15000 వేలు విరాళం ప్రకటించారు . ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాఖాహారం అమృతహారం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 22. (లోకల్ గైడ్) నల్గొండ జిల్లా కేంద్రంలో పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ బ్రహ్మర్షి పితామహ ప్రతిజీ వారి సహకారంతో ఆదివారం నల్గొండ శ్రీ సద్గురు సదానంద పిరమిడ్, శ్రీ గణేష్ పిరమిడ్ ద్వితీయ వార్షికోత్సవం బోయవాడ ధ్యాన కేంద్రం భారీగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా దామోదర్ మహాస్వామి, కడ్తాల్ పిరమిడ్ ట్రస్ట్, భూపతి రాజు ధ్యాన గద్దర్, భూసాని జగదీశ్వర్ రెడ్డి మాట్లాడారు. హింస చోడో హంస పకడో, జీవించు జీవించు నీవు, పక్షులను చంపి వండుకు తినేవాడు వసుధ చండాలుడు, జీవులను చంపి జీవులకు పెడితే పాపంలో చిక్కుకుంటారు, ఈ సృష్టిలో ఏ జీవిని చంపే హక్కు ఎవరికీ లేదు, అహింస ద్వారానే ధర్మం ధర్మం ద్వారానే ఆరోగ్యం ఆనందం ధ్యానంతో శాంతి ధ్యాన కుటుంబంతో ప్రశాంతి ధ్యాన కేంద్రాలతో విశ్వశాంతి అని తెలిపారు. ధ్యానంతో లాభాలు సందర్భంగా గుర్తు చేశారు ధ్యాన సాధన ద్వారా శారీరక మానసిక అనారోగ్యాలైన బీపీ షుగర్ చర్మవ్యాధులు డిప్రెషన్ వెన్నునొప్పి క్యాన్సర్ గుండె నొప్పి వంటి సంస్థ వ్యాధులు తగ్గుతాయని జ్ఞాపకశక్తి ఏకాగ్రత బుద్ధి కుశలత మానసిక ప్రశాంత మొదలైన పెరగడంతో పాటు దుర్గుణాలు, దురలవాట్లు కూడా పోగొట్టుకోవచ్చని గుర్తు చేశారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాసని తెలిపారు. ప్రతి ఒక్కరు శాఖాహారిగా ఉండి ఒక జీవిని మరొక జీవిని చంపకూడదని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాగర్ సతీష్ బాబు శివకుమార్, పి ఎం సి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న సర్పంచ్ మత్రు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 22 : కారేపల్లి మండలం దుబ్బతండా గ్రామ పంచాయతీ మేకలతండా గ్రామ లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన అంగోత్ రమేష్ కుటుంబ సభ్యులను మరోమారు పరామర్శించి, దశ దిన కర్మలకు తనవంతు 25 కేజీల బియ్యన్ని వితరణ గా అందజేసిన సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్.సర్పంచ్ తో పాటు భద్రాచలం కు చెందిన బానోత్ కృష్ణ 25 కేజీల బియ్యన్ని సర్పంచ్ చేతులమీదుగా వితరణ గా అందజేసినాడు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ భూక్యా బాబీ, నాగ, బాలాజీ, బాబురావు, బానోత్ రవి, అంగోత్ విజయ్, వినోద్, చక్రి, బిచ్చు, లచ్చిరామ్, గుగులోత్ శ్రీ రామ్, ఖమ్మం జిల్లా బీ ఆర్ ఎస్ నాయకులు చిట్టిబాబు, సాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5 వ తేదీన జరిగే హిందూ సమ్మేళనంను జయప్రదం చేయండి.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): ఏప్రిల్ 5వ తేదీన జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీ హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు ఎద్దుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం బుద్వేల్ రైల్వేస్టేషన్ బస్తీ, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్ వెంకటేశ్వర కాలనీల ప్రజలు హిందూ సమ్మేళనం కమిటీ ఎన్నుకొన్నారు. ఈ సమ్మేళన సభను వెంకటేశ్వర కాలనీ బొడ్రాయి చౌరస్తాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనం కార్యక్రమానికి హిందువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మన ఐక్యతను చాటి సభను విజయవంతం చేయాలనీ కోరారు సుమారు 3 వేల మందితో సభను నిర్వహిస్తున్నట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు కమిటీ సభ్యులుగా సురేష్, గణేష్, చిరంజీవి, నారాయణ మహేష్ గౌడ్, దత్తు, జైపాల్, బాలకృష్ణ రెడ్డి, రామారావు సలహాదారులుగా సుధాకర్ గౌడ్, మాధవ రెడ్డి, రాజు, జగన్, స్వామి గౌడ్, డాక్టర్ కృష్ణ, మురళి కృష్ణ గౌడ్, అనంత రెడ్డి లు వ్యవహరిస్తారని కమిటీ నిర్వాకలు తెలిపారు.

# సిద్దిపేట నంగునూరు నర్మెట లో ఆయిల్ పామ్ కర్మాగారం ప్రారంభం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి22(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా,నంగునూరు మండలం,నర్మెట్ట**




**గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ కర్మాగారశీ గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహచర మంత్రులు, శాసన సభ్యులు, మరియు తెలంగాణ రాష్ట్ర రైతులు జంగా రాఘవరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుజంగా రాఘవ రెడ్డి చైర్మన్ ,తెలంగాణ ఆయిల్ ఫెడ్...వెల్లడి**

## బెతెస్థా ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు
## పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)



కరీంనగర్ జిల్లా, మార్చి 22 జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఫైర్ స్టేషన్ సమీపంలో గల బెతెస్థా ప్రార్థన మందిరంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొన్నారు.చర్చి పాస్టర్ అశోక్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన చైర్మన్ కు క్రైస్తవ సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాస్టర్ అశోక్ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు:చిన్ననాటి స్నేహం: ప్రముఖ పాస్టర్ అశోక్ తనకు చిన్ననాటి నుండే పరిచయం ఉందని, ఆయన దేవునికి మరియు సమాజానికి చేస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు.కులమతాలకు అతీతంగా సేవ: తమ పాలకవర్గం రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అభివృద్ధి పనుల్లో ముందుంటుందని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తాను కూడా అందరినీ సమానంగా చూసే వ్యక్తినని తెలిపారు.అండగా ఉంటాం: మున్సిపల్ పరిధిలో క్రైస్తవ సోదరులకు లేదా చర్చికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా, ఒక సోదరుడిగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారంలో తాను ఎప్పుడూ ముందుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్, కుతటి తిరుపతి, మంద రాధ, మంద రాజేష్ మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.



## కరెంటుషార్ట్ సర్క్యూట్తో సామాన్లు దగ్ధం....



):ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి ఎస్టీ కాలనీలో గత రాత్రి వడ్డంగి అశోక్ ఇంట్లో కరెంట్ సర్క్యూట్ కావడంతో వంట గదిలో మంటలు చెలరేగి గదిలో ఉన్నటువంటి ఫ్రిజ్, గ్రైండర్ మిక్సీ టీవీ ఫ్యాన్లు కరెంటు బోర్డులన్నీ కాలిపోయినాయి ఆ సమయంలో వడ్డేంగి అశోక్ తన కుటుంబంతో బిల్డింగ్ పై నిద్రిస్తున్నామని నైటు ఒకటి రెండు గంటల సమయంలో వాసన వస్తుందని కిందికొచ్చి చూడడంతో మంటలుస్తుండగా డోర్లు తీసి మంటలు అదుపు చేసినారు అదే సమయంలో వంట గదిలో ఉన్నటువంటి గ్యాస్ బండలు గ్యాస్ లేకపోవడం వల్ల పెను ప్రభావం తప్పిందని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు ఇంట్లో వండుకునే సామాన్లు మొత్తం కాలిపోయాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు ఈ విషయం తెలుసుకున్న బేతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాల అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో ఉన్న కాలిపోయిన సామాన్లు విలువ సుమారు 50,000 ఉండవచ్చని సర్పంచ్ గారికి బాధితులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ కి పలువురు అభినందనలు తెలియజేశారు. అధికారులు స్పందించి తక్షణమే మమ్మల్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు తెలియజేశారు.



## విశ్వగురు వరల్డ్ రికార్డ్స్
## అవార్డు అందుకున్న పెనుబల్లి యువకుడు......



ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతి కుమార్ (సన్ ఆఫ్ రంజా) అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకొని విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. పర్వత అధిరోహణలో తన ప్రతిభను నిరూపిస్తూ దక్షిణాఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, రష్యాలోని మౌంట్ ఎల్బ్రూస్ వంటి ప్రముఖ శిఖరాలను విజయవంతంగా అధిరోహించినందుకు ఆయనకు "విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు" ప్రదానం చేయబడింది.ఈ అవార్డు కార్యక్రమం విశాఖపట్నంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రతా బగ్చి (ఐపీస్), అలాగే శ్రీ రవిశంకర్ మలిశెట్టి (ఐ ఆర్ ఎస్), సినీ నటుడు రాజు కనకాల, డా. సత్య వోలు రాంబాబు (ఫౌండర్ & సీఈఓ, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్), శ్రీ ఎల్.ఎన్. తుమ్మడి రామ్ కుమార్, డా. కిషోర్ కుమార్, కస్టమ్స్ అధికారి సతీష్ సింగ్, రాపర్తి రాజా, కార్తీక్ తదితరులు హాజరై అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు మోతి కుమార్ సాధనను ప్రశంసిస్తూ, యువతకు ఆయన ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఇక ప్రస్తుతం మోతి కుమార్ ప్రపంచంలోని అత్యున్నత శిఖరమైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఎవరెస్టు శిఖరంపై భారత జాతీయ జెండాను ఎగరవేయాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మహత్తర లక్ష్య సాధనకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం దాతలు, ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరుతున్నారు.మోతి కుమార్ లక్ష్యం నెరవేరి, ఎవరెస్టు శిఖరంపై జాతీయ జెండా ఎగరేయాలని స్థానికులు, అభిమానులు ఆశిస్తున్నారు. ఈ విజయంతో పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లాకు మరింత గౌరవం చేకూరనుంది.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన
## అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం.. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలకు మహర్దశ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి, .:తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అశ్వాపురం మండలంలోని బుడుగు బజార్ గ్రామం నందు పలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి దెగ్గరికి వెళ్లి నిర్మాణ పనులు ఎంతవరకు జరిగాయి అని తెలుసుకున్న అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ... నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం.. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలకు మహర్దశ తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి చేతుల మీదగా నియోజకవర్గ మొత్తం 4,500 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వగా అశ్వాపురం మండలంలో మొదటి విడతలో 817 మంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా నేడు పినపాక ఎమ్మెల్యే పాయం గారి ఆదేశాల మేరకు పార్టీ నాయకులతో కలిసి మండలంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇండ్లను సందర్శించామని, త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధమవ్వాలని అదేవిధంగా రెండవ విడతలో ఏప్రిల్ నెలలో మళ్లీ మన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని తెలియజేశారని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఓరుగంటి రమేష్ బాబు, గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కమిటీ సమావేశంలో
## మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్...



సిపిఎం బోనకల్ మండల కమిటీ సమావేశం ఆదివారం స్థానిక సిపిఎం ఆఫీస్ నందు పిల్లలమర్రి వెంకట అప్పారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, డివిజన్ కమిటీ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు హాజరైనారు.పోతినేని మాట్లాడుతూ ఇటీవల వచ్చినటువంటి గాలి దుమారం వలన అనేకమంది రైతుల మొక్కజొన్న నేలకొరిగిందని వాటిని ప్రభుత్వ అధికారులు కనీసం పరిశీలించడానికి కూడా రాలేదని ఇదే ఇప్పుడు మన రాష్ట్రంలో ఉన్న రైతు ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. మండలంలో విస్తృతంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎకరానికి 27 క్వింటాల్లే కొంటామని నిబంధనను ఎత్తివేసి ఎంత పండితే అంత పంట కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, గుడ్డురి ఉమా, నోముల పుల్లయ్య, తెల్లాకుల శ్రీనివాసరావు, పసుపులేటి నరేష్, దొండపాటి సత్యనారాయణ, కేతినేని నాగేశ్వరరావు, దొప్ప కొరివి వీరభద్రం, కందికొండ శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, గుడిపూడి వెంకటేశ్వరరావు, గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది నంది పురస్కారం
## అందుకున్న ప్రముఖ కోలాటం మాస్టర్ తోకల రమేష్




న్యూస్:అశ్వాపురం మండలం లోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ప్రముఖ కోలాట మాస్టర్, కవి, గాయకుడు మరియు ఐటీసీ ఉద్యోగి శ్రీ తోకల రమేష్ గారు ఈరోజు ఖమ్మంలోని రాముల వారి ఆలయ ప్రాంగణంలోని రామగిరి ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా నిర్వహించిన ఉగాది స్వర్ణ నంది పురస్కారాల వేడుకలో ప్రతిష్టాత్మక "స్వర్ణ నంది ఉగాది పురస్కారం" అందుకున్నారు. ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖ దర్శకులు, రచయిత, నటులు, ఎన్. కాంతేశ్వరరావు గారు, సినీ రచయిత కోమాకుల సీతారాములు గారు, ఉత్తమ కవిరత్న తోటమళ్ళ సురేష్ బాబు గారు,ఈటీవీ పాడుతా తీయగా న్యాయ నిర్ణేత రాజబాబు గారు ఆయనను సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, స్వర్ణ నంది జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, జీవితంలో ఎన్నో కష్టాలు పడుతూ , స్వయంకృషితో ఎదిగిన రమేష్ గారు ఈరోజు తన రచనలు, జానపద కోలాటం ద్వారా సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని, ఐటీసీ ఉద్యోగిగా సామాజిక సేవలను అందిస్తూ, ప్రముఖ జానపద కోలాటం మాస్టర్ గా గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, కొత్త తరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఉద్యోగంతో పాటు కళా, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో ఆయన చేసిన కృషి విశేషమైనది కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తోకల రమేష్ గారు మాట్లాడుతూ, "ఈ అవార్డు నా గురువులకు, ఐటీసీ వారికి అంకితం. నా గ్రామం, నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు. ఇకముందు కూడా కళా, సాహిత్య, సామాజిక సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని సంకల్పిస్తున్నాను" అని తెలిపారు. స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకోవడం ద్వారా తోకల రమేష్ గారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు, తోటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం అధ్యక్షులు కురవిళ్ల ప్రవీణ్ గారు, బలగం ఫేమ్ కుర్తానందం గారు,గౌరవ అధ్యక్షులు డాక్టర్ పాలకుర్తి కృష్ణ గారు, కన్వీనర్ ప్రముఖ కమెడియన్ మొగిలి గుణకర్, కో కన్వీనర్ సినీ నటులు నాగ సాయి, డైరెక్టర్ రవి తోప్, గాయకులు కోదాడ నరసింహారావు గార్లు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి...

భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బోనకల్ మండల కార్యదర్శి కిలారి సురేష్....



బోనకల్ మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట భవనము నందు భారత విప్లవ కెరటం భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులందరూ భగత్ సింగ్ చిత్రపటం వద్ద పూలతో నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఇన్క్విలాబ్ జిందాబాద్ అంటూ నినదించారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, స్టడీ సర్కిల్ మాజీ కన్వీనర్ బోయినపల్లి కొండ, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి, గుగులోతు నరేష్, పార్టీ నాయకులు బూర్గుల అప్పచారి, చేపూరి వెంకటేశ్వర్లు, ఉప్పర శ్రీను, సూర్య ప్రకాష్ రావు, సుందర్ రావు, జయరాజు, మహిళా సంఘం నాయకురాలు పిల్లలమర్రి ఝాన్సీ రాణి, మచ్చ గురవయ్య, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రభుత్వంగా ప్రజాపాలన చేస్తున్నాం..
## వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి..





: రైతు ప్రభుత్వం గా ప్రజాపాలన చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆయిల్ ఫామ్ పంటలతో అధిక లాభాలు వస్తాయని అందుకు రైతులు వాటిపైనే ఎక్కువ శ్రద్ధ చూపాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఆదివారము దేవరకద్ర, లక్ష్మీ పల్లి, గోపానపల్లి, రైతు వేదిక భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృశ్య శ్రవణ మద్యమం వీడియో కాన్ఫరెన్స్ లో రైతు నేస్తం కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభోత్సవం మరియు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులు అధికారులు వీక్షించారు. రైతులు కూడా ఆయిల్ ఫామ్ పంటలపై ఎక్కువ శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్య చరిత్రలో భగత్ సింగ్ జీవితం మహోత్తర ఘట్టం

నేడు భగత్ సింగ్ వర్ధంతి (షహీద్ దివస్) సందర్భంగా.. యాదిలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి,



భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో కొన్ని పేర్లు కాలానికతీతంగా నిలిచిపోతాయి. అలాంటి అజరామరమైన వ్యక్తులలో భగత్సింగ్ ప్రముఖుడు. చరిత్రలో భగత్సింగ్ పేరు ఒక ఉద్వేగం, ఒక ఉత్తేజం. కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడిన యువ కిశోరం. ఆయన జీవితకాలం కేవలం 23 సంవత్సరాలే ! అయినప్పటికీ, ఆయన ఆలోచనలు శతాబ్దాలుగా భారత యువతను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. 1931 మార్చి 23న భగత్సింగ్ను, ఆయన సహచరులు శివరామ్ రాజ్గురు, సుఖ్దేవ్ను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసింది. ఆ రోజు భారతదేశ చరిత్రలో ఒక విషాద దినం. ప్రతి ఏడాది మార్చి 23న భగత్సింగ్ వర్ధంతి (షహీద్ దివస్) సందర్భంగా దేశం ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూనే ఉంటుంది. భగత్సింగ్ వీరమరణం పొందిన విప్లవకారుడు మాత్రమే కాదు; ఆయన గొప్ప మేధావి, బహుభాషా కోవిదుడు, నిశితమైన పాఠకుడు, ఆలోచనాపరుడు, రచయిత, సమాజ విశ్లేషకుడు. 'విప్లవం అంటే బాంబులు, తుపాకుల సంస్కృతి కాదు. విప్లవం అంటే మా అర్థం– అన్యాయంపై ఆధారపడిన ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు తేవడం' అంటారు భగత్సింగ్. ఇది ఆయన ఆలోచనా విధానానికి నిదర్శనం. కులం, మతం, ఆర్థిక అసమానతలు అంతం కావాలని, శ్రమజీవుల రాజ్యం రావాలని ఆయన ఆకాంక్షించారు.భగత్సింగ్ జీవితాన్ని పరిశీలిస్తే.. ఆయనలోని దేశభక్తి చిన్నప్పుడే మొలకెత్తిందని తెలుస్తుంది. పంజాబ్లోని బంగాలో జన్మించిన భగత్సింగ్ కుటుంబం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న కుటుంబం. ఆయన తండ్రి, మామలు కూడా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడినవారే. చిన్ననాటి నుంచే దేశ స్వాతంత్ర్యం పట్ల ఆయనలో ఒక గాఢమైన అనురక్తి పెరిగింది. 1919లో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని తీవ్రంగా కుదిపేసిన సంఘటన. వేలాది నిరాయుధ ప్రజలపై బ్రిటిష్ సైన్యం కాల్పులు జరపడం యువ భగత్సింగ్ మనసును గాఢంగా కలచివేసింది. 1929లో భగత్సింగ్, ఆయన సహచరుడు బతుకేశ్వర్ దత్ కలిసి ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబులు విసిరారు. అయితే వారి ఉద్దేశ్యం ఎవరినీ చంపడం కాదు. వారు స్వయంగా చెప్పినట్లుగా 'బహిరంగంగా ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మాత్రమే'. బాంబులు పేలిన తర్వాత వారు పారిపోలేదు; స్వయంగా లొంగిపోయారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించినది భగత్సింగ్ పేల్చిన బాంబులు కాదు, ఆయన పలికించిన 'ఇంక్విలాబ్ జిందాబాద్' అనే నినాదం. ఆ నినాదం నేటికీ భారత యువతకు విప్లవ స్ఫూర్తిగా నిలిచింది. అణచివేతకు గురైన సామాన్యుడి గొంతుకగా నిలిచింది. కొన్ని విశేషాలు ..

జ్ఞానతృష్ణ: భగత్సింగ్ చిన్నప్పుడే పాఠశాల వదిలి జాతీయ ఉద్యమంలో చేరాడు. ఆయనకు పుస్తకాలు చదవడం మీద అపారమైన ఆసక్తి ఉండేది. జైలులో కూడా ఆయన వందలాది పుస్తకాలు చదివాడు. పంజాబీ, హిందీ, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో రాయగలిగే సామర్థ్యం ఆయన సొంతం. రాజకీయాలు, ఆర్థికశాస్త్రం, చరిత్ర, తత్వశాస్త్రంపై ఆయనకు అపారమైన పట్టు ఉండేది. ఉరితీసే కొద్ది నిమిషాల ముందు కూడా క్లారాజెట్కిన్ రాసిన 'రెమినిసెన్సెస్ ఆఫ్ లెనిన్' అన్న పుస్తకాన్ని చదువుతూ వున్నారని, జైలు అధికారులు వచ్చి ఉరి తీసే సమయం అయిందని చెప్పినప్పుడు, 'ఆగండి.. ఒక విప్లవకారుడు మరో విప్లవకారుడితో మాట్లాడుతున్నాడు' అని చెప్పి, ఆ పుస్తకం చదవడం పూర్తిచేసి, గాలిలోకి విసిరేసినట్లు చెబుతుంటారు. ఇది ఆయన జ్ఞానతృష్ణకు నిదర్శనం.నాస్తికత్వం : జైలు గోడల మధ్య ఆయన రాసిన 'నేను నాస్తికుడిని ఎందుకు?' అనే వ్యాసం ఆయన మేధో పరిపక్వతకు అద్దం పడుతుంది. లాలా లజపతిరారు స్థాపించిన 'ది పీపుల్' పత్రికలో మొదట ఈ వ్యాసం ప్రచురితమైంది. మతం పేరుతో జరిగే దోపిడీని, మూఢనమ్మకాలను ఆయన ఈ వ్యాసంలో తీవ్రంగా వ్యతిరేకించారు.నటుడిగా : కళాశాల రోజుల్లో ఆయన నాటకాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ముఖ్యంగా 'రాణా ప్రతాప్', 'చంద్రగుప్త' వంటి నాటకాల్లో నటించి, దేశభక్తిని చాటారు.రచయితగా : భగత్సింగ్ ఒక గొప్ప రచయిత. అందులో ప్రసిద్ధమైనది 'వై ఐ యామ్ యాన్ ఎతియిస్టు' అనే వ్యాసం. ఇందులో ఆయన తన ఆలోచనలను తర్కబద్ధంగా వివరించాడు. ఈ రచనల్లో భగత్సింగ్ కేవలం స్వాతంత్ర్యం గురించే కాదు; సమాజంలో అసమానతలు, పేదరికం, కుల వివక్ష, అజ్ఞానం వంటి సమస్యల గురించి లోతైన విశ్లేషణ చేశారు. ఆయన అనేక పుస్తకాలు చదివాడు. మార్క్స్, లెనిన్ వంటి విప్లవ తత్వవేత్తల రచనలు అధ్యయనం చేశాడు. అనేక పత్రికలలో అకాలీ, కీర్తి వంటి మారుపేర్లతో వ్యాసాలు, లేఖలు రాశారు. పంజాబీ, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఆయన రాయగలరు. ఆయన కలలు కన్న భారతదేశం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛతో నిండిన సమాజం.నిర్భయత్వం: మరణం కళ్ల ముందు కనిపిస్తున్నా రవ్వంతైనా చలించకుండా నవ్వుతూ ఉరికొయ్యను ముద్దాడటం సామాన్యమైన విషయం కాదు. అది కేవలం దేశం పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ వల్లనే సాధ్యమైంది.స్పష్టమైన లక్ష్యం: ఆయన పోరాటం కేవలం తెల్లదొరలను పారద్రోలడం కోసం మాత్రమే కాదు. 'మనుషుల ద్వారా మనుషులు దోపిడీకి గురికాని సమాజం' ఏర్పడాలని ఆయన కలలుగన్నారు. అంటే స్వాతంత్ర్యం వచ్చాక అధికారం నల్లదొరల చేతుల్లోకి వెళ్లకూడదని ఆయన ముందే ప్రకటించారు. వార్తా పత్రికలకు కూడా ఒక సందేశం ఇచ్చారు. 'వార్తాపత్రికల నిజమైన కర్తవ్యం.. ప్రజలకు అవగాహన కల్పించడం, వారి మనస్సులను శుద్ధి చేయడం, ఇరుకైన మతపరమైన విభజన నుంచి వారిని రక్షించడం, ఉమ్మడి జాతీయవాదం అనే ఆలోచనను ప్రోత్సహించడానికి మత భావాలను నిర్మూలించడం' అంటూ వార్తాపత్రికల బాధ్యత గురించి దాదాపు శతాబ్దం క్రితం భగత్సింగ్ రాసినప్పుడు ఎంత సందర్భోచితమో, నేటికీ అంతే సందర్భోచితం.నేటి ఆవశ్యకతప్రస్తుత ప్రపంచంలో సామ్రాజ్యవాదం రూపం మార్చుకుంది. ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, అవినీతి రూపంలో దేశం అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇలాంటి తరుణంలో భగత్సింగ్ జీవితం యువతకు ఒక గొప్ప సందేశం. ఆయన చూపించిన ధైర్యం, నిబద్ధత, త్యాగం నేటి తరానికి కూడా ప్రేరణ. యువత కేవలం దేశభక్తి నినాదాలు చేయడం మాత్రమే కాదు; సమాజంలో అన్యాయం జరిగితే ప్రశ్నించేతత్వాన్నీ అలవర్చుకోవాలి. అవినీతి, అసమానత, అజ్ఞానం వంటి సమస్యలను ఎదుర్కొనే బాధ్యత యువతపై ఉందని ఆయన నమ్మాడు. భగత్సింగ్ చెప్పిన 'సమ సమాజ స్థాపన' భావన ఎంతో కీలకం. కేవలం రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే సరిపోదని, ప్రతి పౌరుడికి ఆర్థిక స్వేచ్ఛ, తిండి, గూడు దొరికినప్పుడే అసలైన స్వరాజ్యం అని ఆయన నమ్మారు. మతం ప్రాతిపదికన దేశం విడిపోకూడదని ఆయన కోరుకున్నారు. మత రాజకీయాల వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని, సమాజంలో అసమానతలను, అన్యాయాలను ప్రోత్సహిస్తుందని ఆయన ఆనాడే పేర్కొన్నారు.భగత్సింగ్ ఒక ఆలోచన, ఒక విప్లవం, ఒక త్యాగం. అందుకే ఆయన పేరు వింటే ఇప్పటికీ యువత హృదయాల్లో ఉత్సాహం ఎగసిపడుతుంది. ఆయన చూపించిన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం పట్ల ఉన్న నిబద్ధత నేటి యువతకు మార్గదర్శకం. ఆయనిచ్చిన 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదం కేవలం ఒక ఉద్యమ నినాదం మాత్రమే కాదు; అది న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ కోసం ఎప్పటికీ కొనసాగాల్సిన పోరాటానికి ప్రతీక. ఆయనను ఒక ఫొటోకో, ఒక విగ్రహానికో పరిమితం చేయలేం. మన రక్తంలో ప్రవహించే ధైర్యం, మన మెదడులో మెదిలే ఆలోచన భగత్సింగ్ కావాలి. అందుకే భగత్సింగ్ వర్ధంతి రోజున ఆయనను స్మరించుకోవడం కాకుండా ఆయన ఆలోచనలను జీవితంలో ఆచరించడం మనందరి బాధ్యత. అదే నిజమైన దేశభక్తి, అదే నిజమైన నివాళి. 'నేను చనిపోవచ్చు, కానీ నా ఆలోచనలు చావవు. అవి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పాతాళానికి తొక్కుతాయి' అన్న ఆయన మాటలు అక్షర సత్యాలు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ విప్లవ వీరుడికి ఘన నివాళులు అర్పిస్తూ.. ఆయన ఆశయ సాధనలో భాగస్వాములవుదాం.నేటి యువతకు ఆదర్శంనేటి ఆధునిక యుగంలో యువత భగత్సింగ్ నుండి నేర్చుకోవాల్సిన పాఠాలు ఎన్నో ఉన్నాయి. కేవలం ఆయన ఫొటోను సోషల్ మీడియాలో పెట్టడం మాత్రమే నివాళి కాదు. ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టడమే అసలైన నివాళి. భగత్సింగ్ ఒక యోధుడి కంటే ముందు ఒక విద్యార్థి. ఆ దశలోనే దేశ రాజకీయాలపై లోతైన అవగాహన పెంచుకున్నాడు. భావోద్వేగంతో కాకుండా చదువుతో, చర్చలతో తన ఆలోచనలను పెంపొందించుకున్నాడు. యువత తమ కెరీర్ పట్ల ఎంత శ్రద్ధ చూపిస్తారో, దేశ సామాజిక, రాజకీయ పరిస్థితుల పట్ల కూడా అంతే అవగాహన కలిగి ఉండాలి. పుస్తక పఠనం అలవరచుకోవాలి. అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నించే ధైర్యం ఉండాలి. ప్రశ్నించేతత్వం పెంపొందించుకోవాలి. భగత్సింగ్ అసెంబ్లీలో బాంబులు వేసింది ఎవరినీ చంపడానికి కాదు, 'చెవిటివారికి వినిపించడం కోసం'. అంటే మౌనంగా భరించడం కంటే, శాంతియుతంగా కానీ సమర్థవంతంగా కానీ గళం విప్పడం ముఖ్యం. అంతేకాదు.. కుల, మత భావనను తీవ్రంగా వ్యతిరేకించారు. మానవత్వమే గొప్ప మతమని నమ్మారు. నేటి యువత కుల, మత వైషమ్యాలకు అతీతంగా సమైక్య భారతావని కోసం కృషి చేయాలి. సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సమాజానికి తిరిగి ఏమి ఇస్తున్నామనేది ముఖ్యం. నిస్వార్థ సేవ, సమాజ హితం కోసం పాటుపడటం భగత్సింగ్ నేర్పిన గొప్ప గుణం.



## వేతనాలు వెంటనే మంజూరు చేయండి..

: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కింద కాంటి జె నీ సిబ్బంది గా పనిచేస్తున్న వారికి గత నాలుగు నెలల నుంచి వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని గోపి నరసింహులు, పార్వతమ్మ, తెలిపారు. ప్రభుత్వము తమకు వెంటనే వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ ఆదివారం ఆస్పత్రి ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వేతనాలు అనగా తమ పరిస్థితి గోరంగా ఉన్నది అని వారు అన్నారు. అందుకు ప్రభుత్వము స్పందించి వెంటనే తమకు వేతనాలు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## 100 ఏళ్ల చరిత్ర కలిగిన హనుమాన్ విగ్రహం మార్పిడి నిర్ణయం!



శతాబ్ద కాలానికి పైబడిన చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ సంస్థ కొత్తగూడెం 7 షాఫ్ట్‌లో బొగ్గు తవ్వకాల ప్రారంభ దశలోనే, అక్కడి ఎత్తుగడ్డపై ఉన్న భారీ రాతిపై చెక్కబడిన హనుమాన్ విగ్రహం ప్రతిష్ఠించబడింది. అప్పటి నుండి ఈ విగ్రహం "అభయ ఆంజనేయ స్వామి"గా భక్తుల పూజలను అందుకుంటూ, వారికి ధైర్యం, భక్తి నింపుతోంది. కాలక్రమేణా ఓపెన్‌కాస్ట్ పనులు ప్రారంభమవడంతో, ఆ ప్రాంతంలోని జనవాసాలు తొలగించబడగా, భక్తుల రాకపోకలు తగ్గాయి. అయినప్పటికీ, ప్రతి మంగళవారం భక్తులు హనుమాన్ చాలీసా పఠనం చేస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల, ఓపెన్‌కాస్ట్ విస్తరణలో భాగంగా ఆ గుట్టను కూడా తొలగించాలని సింగరేణి యంత్రాంగం నిర్ణయించడంతో, భక్తుల్లో ఆందోళన నెలకొంది. ఆలయంలోని విగ్రహానికి ఎలాంటి నష్టం కలగకుండా, మరొక అనుకూల ప్రాంతానికి మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. భక్తుల్లో ఆందోళన శతాబ్ద కాల చరిత్ర కలిగిన ఈ హనుమాన్ విగ్రహం తరలింపు నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. భక్తుల భావోద్వేగాలకు ఎంతో దగ్గరైన ఈ దేవాలయాన్ని యథాతథంగా పరిరక్షించాలని వారు అభిప్రాయపడుతున్నారు. అయితే, విగ్రహాన్ని సురక్షితంగా తరలించి, సరైన ప్రాంతంలో కొత్తగా ఆలయం నిర్మించేందుకు పూర్తి సహకారం అందిస్తే, మార్పిడికి భక్తులు కూడా ముందుకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## సూరయ్యపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు నిర్మించడం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు రూ.15 లక్షల ఈజీఎస్ నిధులతో ఈ పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం ఎమ్మెల్యే జారే....

### అశ్వారావుపేట నియోజకవర్గంలో రైతు భరోసా ద్వారా 45,456 మంది రైతులకు లాభం రూ.25.39 కోట్లు మంజూరు...

### రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న "రైతు భరోసా" పథకం...

:అశ్వారావుపేట నియోజకవర్గంలో విశేషంగాఅమలవుతోంది. ఈ పథకం ద్వారానియోజకవర్గంలోని మొత్తం 45,456 మంది రైతులు లబ్ధి పొందుతుండగా, వారికి కలిపి రూ.25.39 కోట్లు ఆర్థిక సహాయం అందించబడుతున్నదిరైతులసంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య రైతులకు నేరుగా మద్దతు అందిస్తూ, సాగు వ్యయాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. పంటలసాగుసమయంలో అవసరమైన పెట్టుబడులనుసమయానికిఅందించడంతో రైతులపై ఆర్థిక భారం తగ్గుతుందని అధికారులుతెలిపారు.మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు ఇలాఉన్నాయి:అన్నపురెడ్డిపల్లి మండలం: 4,838 మంది రైతులు రూ.2.63 కోట్లు,అశ్వారావుపేట మండలం: 12,950 మంది రైతులు రూ.7.34 కోట్లు,చంద్రుగొండ మండలం: 6,067 మంది రైతులు రూ.3.26 కోట్లు,దమ్మపేట మండలం: 11,272 మంది రైతులు రూ.6.31 కోట్లు,ములకలపల్లి మండలం: 10,329 మంది రైతులు రూ.5.86 కోట్లుఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ముఖ్యంగా మేలుజరుగుతుందని, వ్యవసాయ రంగానికి ఇది బలమైన ప్రోత్సాహం అని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. రైతులు ఈ సాయాన్ని సమర్థవంతంగావినియోగించుకుని మంచిదిగుబడులు సాధించాలనిఅశ్వారావుపేట ఎమ్మెల్యేజారె ఆదినారాయణ కోరారు.



## క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుంది.

- బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్.
- క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను బిఆర్ఎస్ సీపీఐ కూటమికి 14 వార్డులో గెలుపొందగా చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుంది.
- క్యాతనపల్లి మున్సిపాలిటీలో తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ గా, సిపిఐ పార్టీ అభ్యర్థి వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం తథ్యమని స్పష్టం చేశారు.

క్యాతనపల్లి మున్సిపాలిటీ లో చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వివేక్ అడ్డుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు.



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో, నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు 25 మందిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం కాకుండా, బెయిల్ పై విడుదల అయిన వారిని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ కాంగ్రెస్ పెద్దలు రాక్షసానందం పొందుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర హైకోర్టు మూడు వారాల్లో క్యాతనపల్లి ఎన్నికలు నిర్వహించాలని సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తూ, పంపించవలసిన రాష్ట్ర ప్రభుత్వ సమ్మతిని పంపించకుండా, కాలయాపన చేస్తుందని విమర్శించారు. దీనిపై త్వరలోనే కోర్టు ధిక్కారం చేస్తున్నారని హైకోర్టును మరల ఆశ్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర గవర్నర్ తో సైతం సమావేశం కావాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారని, అదే విధంగా రాష్ట్ర శాసనసభ, శాసన మండలి లో సైతం క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 17న కౌన్సిల్ హాల్లో గొడవ చేశారని, తమపై రాళ్లు రువ్వి, పోలీసులచే లాఠీ చార్జ్ నిర్వహించి, తమపైనే అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి, జైలులో నిర్బంధించి, బెయిల్ పై విడుదల అయిన అనంతరం సైతం పోలీస్ స్టేషన్లో చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా క్యాతనపల్లి ప్రజలు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వివేక్ గుర్తించాలని సూచించారు. గత నెల రోజులకు పైగా గెలిచిన తమ కౌన్సిలర్లు తమ కుటుంబాలకు, వార్డు ప్రజలకు దూరంగా ఉండే దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నటించడం మానేసి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు తమ సమ్మతిని తెలుపుతూ ఫైల్ పంపించాలని హితవు పలికారు. సాధ్యమైనంత త్వరగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వివేక్, క్యాతనపల్లి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాల తో పాటు తమ పార్టీ నాయకులను, కౌన్సిలర్ లను, వారి కుటుంబాలను సైతం ఇబ్బందుల గురిచేసిందని, ఇప్పటికైనా వారి ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కృష్ణపల్లిలో కూరుకుపోతున్న తోటలు. రైతుల ఆవేదనకు అడ్డుకట్ట ఎప్పుడు.?

-డ్రైనేజీ సమస్యలతో పంటలు నాశనం.

గ్రామ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న తోటమాలీలు.



బెజ్జూర్, :కొమురం భీం (ఆసిఫాబాద్) జిల్లాలోని బెజ్జూర్ మండలం కృష్ణపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతుల ఆవేదన రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా గ్రామంలోని మూడవ వార్డు పరిధిలో హనుమాన్ మందిరం నుండి పోచమ్మ దేవాలయం వరకు ఉన్న ప్రాంతంలో డ్రైనేజీ సమస్య తీవ్ర రూపం దాల్చి, పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.గ్రామంలో ఒకవైపు మాత్రమే సైడ్ డ్రైనేజీ నిర్మాణం జరగగా, మరోవైపు డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడం వల్ల మురికి నీరు తోటలలోకి చేరి, పంటలు పూర్తిగా నాశనమవుతున్నాయని తోటమాలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన వడ్డేపల్లి లావణ్య కాలంలో ఈ డ్రైనేజీ పనులు ప్రారంభమైనప్పటికీ, పూర్తి స్థాయిలో అమలు కాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కూడా అదే కుటుంబానికి చెందిన వడ్డేపల్లి శ్రీనివాస్ సర్పంచ్‌గా కొనసాగుతున్నప్పటికీ, సమస్య పరిష్కారం దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎనిమిదేళ్లుగా పరిష్కారం లేని సమస్యగ్రామస్తుల ప్రకారం, గత ఎనిమిదేళ్లుగా ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు, సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోయిందని తెలిపారు. ప్రతి వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమై, గ్రామంలోని తోటలు మురికి నీటితో నిండిపోతున్నాయని చెప్పారు.టమాట, మిరప, వంకాయ వంటి కూరగాయల పంటలు పూర్తిగా పాడైపోతున్నాయని, పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని రైతులు వాపోతున్నారు. నీటి నిల్వల కారణంగా నేల ఉరుకుగా మారి, భవిష్యత్తులో కూడా పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.అధికారుల నిర్లక్ష్యం రైతుల ఆగ్రహంగ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డేపల్లి లావణ్య మరియు గ్రామ కార్యదర్శి రోజాపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపిస్తూ, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని తోటమాలీలు డిమాండ్ చేస్తున్నారు."మా సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేదంటే పైస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తాం," అని రైతులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయాన్ని మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు.పై అధికారులకు ఫిర్యాదు హెచ్చరికగ్రామస్తులు మరియు నష్టపోయిన రైతులు కలిసి, ఈ సమస్యను కొమరం భీం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు ప్రారంభించారు. అవసరమైతే ఆందోళనలు కూడా చేపట్టేందుకు సిద్ధమని హెచ్చరించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పూర్తి స్థాయిలో డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టి, రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### పరిష్కారం ఎప్పుడో?

గ్రామంలో చిన్న సమస్యగా ప్రారంభమైన డ్రైనేజీ లోపం, ప్రస్తుతం పెద్ద సంక్షోభంగా మారింది. రైతుల జీవనాధారమైన తోటలు నాశనం అవుతున్న నేపథ్యంలో, అధికారుల తక్షణ స్పందన అత్యవసరంగా మారింది. సమస్యను పట్టించుకోకపోతే గ్రామంలో ఆందోళనలు మరింత ఉధృతం కావచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం రైతుల ఎదురు చూపులు కొనసాగుతున్నాయి.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతాం స్వంత నిధులతో సీసీ రోడ్డు వేయించిన మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్త



చేవెళ్ల నియోజకవర్గం మార్చ్ 22)చేవెళ్ల : చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల సమయంలో 9వ వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆదివారం సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు, దామరగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త స్వంత డబ్బులతో రామాలయం ముందు సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి చేవెళ్ల మాజీ సర్పంచ్, తాళ్లపల్లి నర్సింగ్, మంగలి కల్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మధుసూదన్ గుప్త వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని పేర్కొన్నారు. వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య, మున్సిపల్ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం........

బి కే యం యు జిల్లాఆర్గనైజింగ్ కార్యదర్శి దండుఆదినారాయణ.....

సత్తుపల్లి ఆర్సి/:మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించి కూలీలందరికిపనులు కనిపించాలని మహాత్మా గాంధీ పేరును పునరుద్ధరించాలని రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని రెండు వందల రోజులు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.



సత్తుపల్లి మండలం బేతపల్లి లో జరిగిన కూలీలసమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్ట కొట్టేందుకు ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ జి రామ్ జిపథకం పేరుతో కూలీల పని లేకుండా చేసేందుకు వందరోజుల పథకాన్ని 60 రోజు లు పనులు లేకుండా చేసి 125 రోజులకు పెంచారని తద్వారా కూలీలకు 40 రోజుల పళ్ళు కోల్పోయే ప్రమాదం ఉందని అదేవిధంగా కూలీలకు ఐరిస్ ఫోటోలు తీయాలని రెండుసార్లు ఫోటోలు తీయాలని నిబంధనలు పెట్టి ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో బి కే ఎం యు ఆధ్వర్యంలో కూలీల సమీకరించి పోరాటానులకు సిద్ధమవుతున్నామని దండు ఆదినారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ పుల్లమ్మ మహాలక్ష్మి సత్యవతి రాజ్యం రాములమ్మ ప్రభావతి వెంకటలక్ష్మి శ్రావణి పార్వతి తదితర కూలీలు పాల్గొన్నారు.

## ఆర్టీఐ వ్యవస్థలో అవినీతి ముసుగు వీడింది సమాచార హక్కు అమలు స్తంభనం

### అప్పిలేట్ అధికారులు పిఐఓల చేతిలో బందీలు? పై స్థాయిలోనూ సమాచారం కరువు ప్రజల్లో నమ్మకం సంక్షోభం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు తీవ్ర లోపాలతో స్తంభించిపోయిందని ఆర్టీఐ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా భావించే ఈ చట్టం ద్వారా పారదర్శకత పెరగాల్సి ఉండగా, ప్రస్తుతం అవినీతి ప్రభావంతో అది కేవలం పుస్తకాలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సమయానికి, పూర్తి స్థాయిలో అందించాల్సిన బాధ్యత కలిగిన ప్రజా సమాచార అధికారులు (పిఐఓలు) అనేక సందర్భాల్లో అసంపూర్ణ సమాధానాలు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యమైన వివరాలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టడం వల్ల దరఖాస్తుదారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని కార్యకర్తలు చెబుతున్నారు.ఈ పరిస్థితుల్లో న్యాయం కోసం అప్పీల్ దశను ఆశ్రయించినా, అక్కడ కూడా నిరాశే ఎదురవుతోందని సమాచారం. అప్పిలేట్ అధికారులు పిఐఓల సమాధానాలను యథాతథంగా సమర్థిస్తూ, లోతైన విచారణ లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అప్పీల్ వ్యవస్థ ప్రజలకు ఉపశమనం కల్పించాల్సింది పోయి, మరో అడ్డంకిగా మారిందని విమర్శిస్తున్నారు.పైస్థాయిలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. అధికారులను పలుమార్లు సంప్రదించినా పూర్తి సమాచారం లభించకపోవడం, వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేస్తోంది. సమాచారం పొందే హక్కు అమలులో పూర్తిగా స్థంభన నెలకొన్నట్టుగా కనిపిస్తోంది.అప్పీల్ ప్రక్రియలో తీవ్ర ఆలస్యం కూడా ప్రధాన సమస్యగా మారింది. నెలల తరబడి, కొన్ని సందర్భాల్లో సంవత్సరాల పాటు కేసులు పెండింగ్‌లో ఉండటంతో సమాచారం ప్రాముఖ్యత కోల్పోతుంది. తుది నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడం, సరైన కారణాలు వెల్లడించకపోవడం ప్రజల్లో అనిశ్చితిని పెంచుతున్నాయి.కొన్ని కేసుల్లో విచారణ లేకుండానే పిఐఓల సమాధానాలను అంగీకరించడం, దరఖాస్తుదారుల వాదనలను పట్టించుకోకపోవడం వంటి అంశాలు వ్యవస్థ పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ పరిణామాలు ఆర్టీఐ చట్టం లక్ష్యంగా పెట్టుకున్న పారదర్శకతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి.దీంతో ప్రజల్లో ఆర్టీఐపై నమ్మకం క్రమంగా తగ్గిపోతోంది. ప్రభుత్వ వ్యవస్థలో జవాబుదారీతనం పెంచాల్సిన ఈ చట్టం ప్రభావం కోల్పోతుందనే అభిప్రాయం బలపడుతోంది.పరిస్థితిని సరిచేయాలంటే అప్పిలేట్ అధికారుల పనితీరుపై కఠిన పర్యవేక్షణ అవసరమని కార్యకర్తలు సూచిస్తున్నారు. పిఐఓలు సమగ్ర సమాచారం ఇవ్వడం తప్పనిసరి చేయడంతో పాటు, అప్పీల్ దశలో నిష్పాక్షిక విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.మొత్తంగా ప్రజలకు హక్కుగా కల్పించిన సమాచారాన్ని అందించడంలో వ్యవస్థ విఫలమవుతున్న ప్రస్తుత పరిస్థితి తక్షణమే సవరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఆర్టీఐ చట్టం ఉద్దేశం పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## బోనకల్‌లో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం వైపు అడుగులు....

### సంతోషం వ్యక్తం స్థానిక వ్యాపారులు, వాహనదారులు...




బోనకల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ముందడుగు వేసింది. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ట్రాఫిక్ జామ్ సమస్యను తగ్గించేందుకు వినూత్న చర్యలు చేపడుతోంది.ఇందులో భాగంగా, ఇప్పటివరకు ఖాళీగా ఉన్న ఆర్‌ఓబి బ్రిడ్జి కింద ఉన్న ఖాళీ ప్రదేశాలను వినియోగంలోకి తీసుకువచ్చే పనులను ప్రారంభించింది. మండల కేంద్రంలో గల గ్రామీణ వికాస్ బ్యాంకు దగ్గర ప్రతిరోజు రోడ్డుకి ఇరువైపులా టూ వీలర్ మరియు పెద్ద వాహనాలు పార్కింగ్ చేయడంతో రైల్వే స్టేషన్ కి వెళ్ళే ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ఇప్పటికే బ్రిడ్జి కింద ఒక కానా వాహనదారులకు పార్కింగ్ కొరకు కేటాయించారు. అయినా సరే విపరీతమైన వాహనాలు రోడ్డుపై నిలుపు వేయడంతో ప్రయాణికులకు, స్థానికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఇది గమనించి బ్రిడ్జి కింద ఉన్న బ్యాంక్ ఎదురుగా ఒక కానాను మరియు బ్రిడ్జి చివరగా ఉన్న మరొక కానాను వాహనాలు నిలిపేందుకు ఈ ప్రాంతాలను వాహనాల రాకపోకలకు అనుకూలంగా మార్చి, ప్రత్యామ్నాయ మార్గాలుగా అభివృద్ధి చేయాలని పంచాయతీ యోచిస్తోంది.ఇప్పటికే కొన్ని కాణాల కింద కొంతమంది స్థానికులు సొంత ప్రయోజనాల కోసం అక్కడ ఉన్న చెట్లను క్రమక్రమంగా తొలగించి గేదెలను కట్టివేయడం మరియు వ్యాపారాలు చేసుకోవడం కోసం ఉపయోగించుకుంటున్నారు. అందరికీ ఉపయోగపడే స్థానిక ప్రాంతాలు కొంతమంది మాత్రమే అనుభవిస్తుండడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక పంచాయతీ పాలకవర్గం గమనించింది.ఈ చర్యతో ప్రధాన రహదారిపై ఉండే ఒత్తిడి తగ్గి, వాహనదారులకు సులభంగా ప్రయాణం చేసే వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు. స్థానిక వ్యాపారులు, ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ట్రాఫిక్ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం మాట్లాడుతూ, "ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడమే మా లక్ష్యం. అందుకోసం అందుబాటులో ఉన్న ప్రతి వనరును ఉపయోగించుకుంటూ సమస్యలకు పరిష్కారం చూపుతాం" అని తెలిపారు.మొత్తంగా, గ్రామపంచాయతీ తీసుకున్న ఈ చర్య బోనకల్‌లో ట్రాఫిక్ సమస్యను తగ్గించడంలో కీలకంగా మారనుందనీ స్థానిక వ్యాపారులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి గుడి నూతన చైర్మన్ గా గుండెమోని కుమార్

సర్పంచ్ భాసు నాయక్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక





(లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామం లోని శ్రీ సీతారామ అంజనేయ స్వామి గుడి నూతన కమిటీని ఈరోజు గ్రామ పెద్దలు ఎన్నుకోవడం జరిగింది. శ్రీ సీతారామాంజనేయ స్వామి గుడి చైర్మన్ గా గుండెమోని కుమార్ వైస్ చైర్మన్ గా కమ్మరి జనార్ధన్ చారి నీ ఎన్నుకున్నారు. గుడి కార్యదర్శులుగా గుత్తిలింగం మరియు కోశాధికారిగా దొబ్బల కిరణ్ కుమార్ ను గ్రామ పెద్దలు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసు నాయక్ మరియు ఉపసర్పంచ్ దొబ్బల యాదయ్య మరియు వార్డ్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# సిపిఐ ఇంటింటికి కార్యక్రమం విజయవంతం చేయండి....

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఏప్రిల్ 1నుండి10వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,అదేవిధంగా నిది సేకరణ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ పిలుపునిచ్చారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోజిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు అధ్యక్షతన ఆదివారం మంచిర్యాల జిల్లా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో పోటీ చేయాలని కోరారు.ఇరాన్ పై ఇజ్రాయిల్,అమెరికా దురాక్రమణ యుద్ధం విరమించాలని తన మాట వినని ఇతర దేశాలపై ఆంక్షలు విధించే చర్యలు సరికాదని తెలిపారు.సింగరేణి సంస్థను రక్షించుకునేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నూతన భూగర్భ గనుల ప్రారంభించాలని తద్వారా సింగరేణి సంస్థను రక్షించుకుందాం అని సేవ్ సింగరేణి కార్యక్రమం ఈ నెల18న శ్రీరాంపూర్ లో ప్రారంభమైనట్లు తెలిపారుఈనెల 30వరకు ఈ జాత సింగరేణి వ్యాప్తంగా ప్రతి మైన్ తిరుగుతు 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతంతో ముగుస్తుంది అని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి,రేగుంట చంద్రశేఖర్,ఇప్పకాయల లింగయ్య,ముస్కె సమ్మయ్య,చిప్ప నర్సయ్య, అడేపు రాజమొగిలి, కామెర దుర్గా రాజు,మిట్టపల్లి పౌల్,మిర్యాల రాజేశ్వర్ రావు,బొంతల లక్ష్మీనారాయణ,కొండు బానేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రమంజిల్ హై స్కూల్ 1989 బ్యాచ్ మహిళల ఘనమైన మహిళా దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్ మార్చి 22 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఎర్రమంజిల్ హై స్కూల్ 1989 బ్యాచ్‌కు చెందిన మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్‌లోని బొమ్మరిల్లు హోటల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎంతో కాలం తర్వాత కలుసుకున్న సహాధ్యాయినులు స్నేహాన్ని, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా యశోద, అన్న జోసఫ్, శ్రీలక్ష్మీ, సురేఖ, నిర్మల, చెన్నై లక్ష్మి, శ్రీలత, సునీత తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్యక్రమానికి ఎం. శ్రీనివాస్, బట్టు శ్రీనివాస్, బాలరాజు, ప్రేమ్ రాజ్, గోపాల్, రజేందర్ హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలు స్నేహబంధాన్ని మరింత బలపరిచేలా, మహిళా సాధికారతకు ప్రేరణనిచ్చేలా సాగినట్లు పాల్గొన్న వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను తరచుగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు.

# నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

-రైతు ఉత్సవాల్లో రైతు సంక్షేమానికి కొత్త దిశ: మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి22:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నిర్వహించిన రైతు ఉత్సవాలు సభలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యంగా మాట్లాడారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రిఫైనరీ శంకుస్థాపన ఘనంగా జరిగింది.మంత్రి మాట్లాడుతూ, గుజరాత్ రాష్ట్రంలో పాల ఉత్పత్తిలో డా. వర్గీస్ కురియన్ చేసిన సేవల మాదిరిగా, తెలంగాణలో ఆయిల్ ఉత్పత్తిలో రైతాంగానికి మార్గదర్శకుడిగా తుమ్మల నాగేశ్వరరావును "ఆయిల్ పామ్ కురియన్"గా గుర్తిస్తున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణ కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల రైతులను అశ్వరావుపేటకు తీసుకెళ్లి అవగాహన కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు అత్యంత లాభదాయకమని, ఈ పంటకు ప్రకృతి విపత్తులు లేదా వాతావరణ సమస్యలు పెద్దగా ప్రభావం చూపవని మంత్రి పేర్కొన్నారు. ఏ భూమిలోనైనా సాగు చేయగలిగే సామర్థ్యం ఈ పంటకు ఉందని వివరించారు. అలాగే, ఆయిల్ ఫెడ్ సంస్థ ప్రతి మండల కేంద్రంలో తాజా పండ్ల కొనుగోలు కోసం కేంద్రాలను ఏర్పాటు చేయబోతుందని తెలిపారు.రైతులకు పిలుపునిస్తూ, 10 ఎకరాల భూమి ఉన్న రైతులు కనీసం 8 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని మంత్రి కోరారు. ఆయిల్ పామ్ సాగు ప్రారంభించిన మొదటి మూడు సంవత్సరాల్లో రైతులు అంతర పంటలు వేసుకోవడం ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు.నర్మెట్టలో ఏర్పాటు చేసిన ఈ ఫ్యాక్టరీ గంటకు 30 టన్నుల నుండి 120 టన్నుల వరకు క్రషింగ్ సామర్థ్యం కలిగి ఉండటం విశేషమని చెప్పారు. ఆదిలాబాద్ వంటి దూర ప్రాంతాల్లో పండించిన ఆయిల్ పామ్ పంటను కూడా ఈ ఫ్యాక్టరీకి తీసుకురావాలని రైతులకు సూచించారు.రైతులు పంటల మార్పిడిలో ఆదర్శంగా నిలవాలని, ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా స్వీకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలోని రైతులు నర్మెట్టలో ఏర్పాటైన ఫ్యాక్టరీని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ వేదికపై ముఖ్యమంత్రి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్న ప్రభుత్వం ఇది అని, "ఇది రైతు రాజ్యం రైతు సంక్షేమ రాజ్యం" అని మంత్రి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని, తెలంగాణను వ్యవసాయరంగంలో ముందంజలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.చివరిగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు రైతులకు మంత్రి అభినందనలు తెలిపారు.



# అశ్వారావుపేటలో అడ్డూ అదుపు లేని 'బెల్ట్' భాగోతం!

గ్రామగ్రామాన ఏరులై పారుతున్న మద్యం!

కిరాణా కొట్టు ఏదో, మద్యం షాపు ఏదో తెలియని పరిస్థితి!

ఎక్సైజ్ అధికారుల 'మామూళ్ల' మత్తు?

చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న వైనంపై సర్వత్రా నిరసన!




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ప్రభుత్వ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయా? ఎక్సైజ్ చట్టాలు అశ్వారావుపేట మండల సరిహద్దుల్లోనే ఆగిపోయాయా? అన్నట్లుగా ఇక్కడ మద్యం వ్యాపారం మూడు పువ్వులు ముప్పై ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని ఆరు లైసెన్స్‌డ్ మద్యం షాపుల యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి, గ్రామగ్రామాన వేల సంఖ్యలో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారని, ప్రతి గ్రామంలోనూ బడి, గుడి అనే విచక్షణ లేకుండా బెల్ట్ షాపులు రాజ్యమేలుతున్నాయని, ప్రతి కిరాణం ఒక మద్యం దుకాణంగా వర్ధిల్లుతోందని ప్రజల విమర్శిస్తున్నారు. మండలంలోని దాదాపు ప్రతి గ్రామంలోనూ కిరాణా షాపులు, కూల్ డ్రింక్ షాపుల బోర్డుల వెనుక విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగుతున్నాయని, లైసెన్స్ పొందిన దుకాణాల్లో మాత్రమే మద్యం అమ్మాలన్న నిబంధనను యజమానులు పక్కనపెట్టారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ఈ అక్రమ విక్రయాలకు స్వయంగా మద్యం షాపుల యజమానులే ఊతమిస్తున్నారని, ప్రత్యేకంగా గూడ్స్ వాహనాలను ఏర్పాటు చేసుకొని, రోజూ ఉదయాన్నే గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యం బాటిళ్లను హోల్ సేల్ తరహాలో సరఫరా చేస్తుండటం గమనార్హం.ఎంఆర్పీ మర్చిపోయారని, దోపిడీయే లక్ష్యంగా పెట్టుకున్నారని,బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఒక్కో బాటిల్‌పై ఎంఆర్పీ కంటే రూ.20.లు నుండి రూ.50.లు వరకు అదనంగా వసూలు చేస్తూ సామాన్యులను నిలువు దోపిడీ చేస్తున్నారని, అడిగే దిక్కు లేకపోవడం, ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ శూన్యం కావడంతో నిర్వాహకులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని, అశ్వారావుపేట మండలంలో కల్తీ మద్యం భయం కూడా ప్రజలను వెంటాడుతోందని విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. బెల్ట్ షాపుల పుణ్యమా అని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కరువైందని, ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగి వాదోపవాదాలకు దిగడం, గొడవలు పడటంతో మహిళలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని, చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ మద్యానికి బానిసలవుతుండటంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడి ఉన్న మద్యం సిండికేట్లు సంబంధిత అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకోవడంతో సామాన్యుడి గోడు వినేవారే కరువయ్యారని ప్రజలు భాగంగానే విమర్శిస్తున్నారు. ఎక్సైజ్ శాఖా, లేక 'ఎక్సెస్' ఆదాయ శాఖా? అనే అనుమానం కలుగుతుంది. అక్రమ మద్యం వ్యాపారం బహిరంగంగా జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కనుసన్నల్లోనే ఈ దందా సాగుతుందని, నెలవారీ మామూళ్ల మత్తులో మునిగి తనిఖీలు చేయడం లేదని, అన్ని కళ్ళ ముందు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్ర నటిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించిమండలంలోని అక్రమ బెల్ట్ షాపులను తక్షణమే రద్దు చేయాలని,




గ్రామాలకు మద్యం సరఫరా చేస్తున్న వాహనాలను సీజ్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్ షాపుల లైసెన్స్‌లను రద్దు చేయాలని,లేనిపక్షంలో అశ్వారావుపేట మండల ప్రజలు, మహిళా సంఘాలతో కలిసి ఎక్సైజ్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి...

రాష్ట్ర కార్మిక,భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేకానంద....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.ఆదివారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఇందులో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో 200కోట్ల రూపాయల అంచనా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.మున్సిపల్ పరిధిలోని 8,9వార్డులలో13లక్షలతో సిసి రహదారి నిర్మించినట్లు తెలిపారు.అదేవిధంగా శ్రీనివాస గార్డెన్ నుండి అమ్మ గార్డెన్ వరకు1కోటి 80లక్షలతో హైమాస్ లైట్ల ఏర్పాటు కొరకు శంకుస్థాపన చేసామని,30రోజులలో నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30కోట్లు,క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40కోట్లు,చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 30కోట్ల రూపాయలతో పనులు చేపట్టినట్లు తెలిపారు.మున్సిపల్ పరిధిలోని ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని15వ వార్డులో 51లక్షల నిధులతో సిసి రహదారులు నిర్మించి ప్రారంభించినట్లు తెలిపారు.నగర అభివృద్ధిలో భాగంగా 32కోట్ల రూపాయల వ్యయంతో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రహదారులు,మురుగు కాలువలు,లైటింగ్,త్రాగునీటి పనులు చేపట్టామని,ఇంటర్నల్ పైప్ లైన్ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు అందించనున్నట్లు తెలిపారు.క్యాతనపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.మున్సిపల్ పరిధిలోని ఒక్కొక్క వార్డులో దాదాపు 2కోట్ల రూపాయల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.క్యాతనపల్లి,చెన్నూర్,మందమర్రి మున్సిపాలిటీలలోని అన్ని వార్డులలో అమృత్ పథకం క్రింద త్రాగునీటిని అందిస్తామని,డి ఎం ఎఫ్ టి,సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని14వ వార్డులో 24లక్షల డి ఎం ఎఫ్ టి,సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన సిసి రహదారి ప్రారంభించామని,అదేవిధంగా 60లక్షలతో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో 40హైమాస్ లైట్లను పట్టణంలో ఏర్పాటు చేసేందుకు పనులు జరుగుతున్నాయని,అమృత్ పథకం పనులను 6నెలలలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.హిందువులు,ముస్లింలు,క్రైస్తవులకు ఇబ్బందులు లేకుండా స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అమృత్ 2.0 పథకం క్రింద 2కోట్ల 9లక్షల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని,3నెలలలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.క్యాతనపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని,ఓపెన్ జిమ్,కుర్మపల్లి శివారులో రైలింగ్,చే లింక్,ఫెన్సింగ్,బోటింగ్ ఇతర అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేసే విధంగా అధికారుల సమన్వయంతో పర్యవేక్షించనున్నామని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో 50లక్షల రూపాయలతో సిసి రోడ్లను ప్రారంభించామని,ప్రజల సౌకర్యార్థం బోర్ వెల్స్,హైమాస్ లైట్లు ఏర్పాటు దిశగా కృషి చేస్తామని తెలిపారు.సిసి రోడ్డు,2ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.మందమర్రి మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు అమృత్ పథకం కింద చర్యలు తీసుకోవడంతో పాటు ఊరు మందమర్రిలో ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు 2కోట్ల 31లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలో సిసి రహదారులు,మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి,సిఎస్ఆర్ నిధులను వినియోగించి పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 30కోట్ల డి ఎం ఎఫ్ టి నిధులతో పనులు చేపట్టి 20శాతం పూర్తి చేయబడి మిగతా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.నగర అభివృద్ధిలో భాగంగా సోలార్ హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా మున్సిపాలిటీకి విద్యుత్ బిల్లు తగ్గించడంతోపాటు ప్రజలకు ఉపయోగకరమైన వీధి



దీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందులో భాగంగా 21సోలార్ హైమాస్ లైట్లు మంజూరు చేయబడి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.చెరువులు,కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి పరిచి,నీటిని శుద్ధి చేసి నీటి కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు.చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్ లు,చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యతగా కృషి చేస్తున్నామని తెలిపారు.సిసి రహదారులు,మురుగు కాలువ వ్యవస్థ అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం సర్పంచ్ బాబురావు కు ఘనంగా నీవాళ్లు



-కారేపల్లి సర్పంచ్ లు, నగదు వితరణ

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 22 : కారేపల్లి మండలం పాత కమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ తేజావత్ బాబురావు ఇటీవల గుండెపోటుతో మరణించిన సంగతి విధాతమే. ఆదివారం నాడు బాబు రావు దశ దిశ కర్మలకు హాజరై ఘనంగా నీవాళ్లు అర్పించిన కారేపల్లి మండల సర్పంచులు. ఈ సందర్భంగా కారేపల్లి సర్పంచ్ లా ఫోరమ్ అధ్యక్షుడు గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ వయస్సులో పెద్దవాడైనా అందరిని మంచిగా ప్రేమతో చిరునవ్వుతో పాలకరిస్తూ ఇవ్వాళ మన మధ్యలో లేనందుకు చాలా భాధగా ఉందాని కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుణ్ణి కోల్పోయింది అనీ వ్యాఖ్యనించారు. తదనంతరం కారేపల్లి మండల సర్పంచ్ లు సర్పంచుల తరపున కొంత నగదు ను సేకరించి 20,000 / వేల రూపాయలను సర్పంచ్ బాబురావు కుటుంబ సభ్యులకు వితరణ గా అందేజేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నీ తెలిపినారు. ఈ కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు వీసాం మోతి వీరస్వామి, కారేపల్లి మండల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ పశ్చిమను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం....

ఎమ్మెల్యే నాయిని




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి22(లోకల్ గైడ్ న్యూస్):హైదరాబాదుకి దీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తా అన్నారుఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ప్రజాపాలనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం రోజున నియోజకవర్గ పరిధిలోని 30వ మరియు 59వ డివిజన్లలో సుమారు రూ.85 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్లకు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సీసీ రోడ్లు లేని కాలనీలను పూర్తిగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు.రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గానికి సమృద్ధిగా నిధులు అందుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో వరంగల్ నగరంను హైదరాబాద్‌కు సమానంగా అభివృద్ధి చేసే దిశగా కార్యాచరణ కొనసాగుతుందని హామీ ఇచ్చారు.పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని, ప్రతి వర్గానికీ ప్రయోజనం చేకూరేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుజ్జుల వసంత-అమరేందర్ తో పాటు ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'సీఎంఆర్ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మార్చి 22, లోకల్ గైడ్: అనారోగ్యంతో బాధపడుతున్న నిరు పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. ఆదివారం బోయినపల్లి లోని తన క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్ కు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. లబ్ధిదారు లలో మల్కాజ్‌గిరి డివిజన్ కు చెందిన సిహెచ్. అశోక్ రూ 24,000, బాల సరస్వతి నగర్ ఎం. భవ్య రూ 60,000, సాయి కృష్ణ కాలనీ ఆర్. శ్రీనివాస్ రూ 26,500, మారుతీనగర్ ఆర్. బాలలక్ష్మి రూ 20,500, శివపురి కాలనీ జి.అరుణ రూ 17,000, వర్ధా రెడ్డి కాలనీ బి.సాయి మాధురి రూ 6,000, చింతల్ బస్తీ బి. పుష్ప రూ19,500, ఓల్డ్ మల్కాజి గిరి టి.జోసఫ్ రూ 13,500, శారద నగర్ టి. హర్షిత రూ 31,500, మొత్తం రూ 2,18,500 లు చెక్ లను ఎమ్మెల్యే, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'సీఎంఆర్ఎఫ్' అనేది నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక భరోసా అన్నారు. దీని సహాయంతో బాధితులు మెరుగైన వైద్య సదుపాయాలు పొంది త్వరగా కోలుకోవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్, ఏ కే మురుగేష్, అమీనుద్దీన్, భాగ్యానంద్, ప్రభా కర్ గౌడ్, నర్సింగ్ రావు, వాసు, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# రైతు ఉత్సవాలకు అక్బర్‌పేట భూంపల్లి నుంచి తరలి వెళ్లిన

రైతులు, కాంగ్రెస్ శ్రేణులు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి22:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నిర్వహించిన రైతు ఉత్సవాలకు అక్బర్‌పేట భూంపల్లి మండలం నుంచి భారీ సంఖ్యలో రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. రైతుల విశేష స్పందనతో నర్మెట్ట గ్రామం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది.అక్బర్‌పేట భూంపల్లి మండలం నుంచి సమూహాలుగా తరలివచ్చిన రైతులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై తమ మద్దతును ప్రకటించారు. రైతు ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై అవగాహన పొందడంతో పాటు, ఆయిల్ పామ్ సాగు వంటి నూతన వ్యవసాయ విధానాలపై ఆసక్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, ఉపసర్పంచులు జీడిపల్లి రమేష్, రాసమల్ల స్వామి, మాజీ సర్పంచ్ ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్లపల్లి బాల గౌడ్, మల్లేశం పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూతురు కుమారస్వామి, కోరండ రవీందర్ రెడ్డి, భూంపల్లి భీం రావు, ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్ తదితరులు హాజరయ్యారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\